

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం 13, జూన్ 2024 | 16 పేజీలు



## సవరణ

వార్త దినపత్రిక వరంగల్ జిల్లా అనుబంధంలో సీఐ రహస్య కామలీలలు శీర్షికన ప్రచురితమైన కథనంలో వచ్చిన పొరపాటుకు చింతిస్తున్నాము. ఆ కథనంలోని అంశాలకు, ఖమ్మం టాస్క్‌ఫోర్స్‌కు చెందిన సీఐ ఎస్ తిరుపతి ఫోటోకు సంబంధం లేదని తెలియజేస్తున్నాము. ఆకథనంతో సంబంధం ఉన్నట్లు ఆరోపణలు వచ్చిన అధికారి పేరు సైతం తిరుపతి కావడం వల్ల మా వార్త దినపత్రికలో తప్పులు దొర్లినవి. ఆ సంఘటనకు సీఐ తిరుపతి ఫోటోకు ఎలాంటి సంబంధం లేదు. కథనంలోని అంశాలపై రిపోర్టర్ తగినంత అవగాహన లేకుండా రాయడం వల్ల పొరబాటు జరిగింది. ఆ వార్తకు ఫోటోకు సంబంధం లేదని తెలియజేస్తున్నాం. జరిగిన పొరపాటుకు క్షంతవ్యులం

..........................................ఎడిటర్

## ఇసుక దందాలో మైనింగ్ అధికారుల

# మాయాజాలం




**క్వారీ నిర్వాహకుల అక్రమ వసూళ్లతో బెంబేలు**

- లారీలో ఇసుక లోడ్ కావాలంటే రూ.3500లు చెల్లించాలి
- అదనపు బకెట్‌కు రూ. 2 వేలు, పట్టాకు రూ. 1000
- లారీకి రూ. 3,500 లు ఇవ్వకుంటే లారీ లోడ్ కాదు
- క్వారీల వద్ద వేబ్రిడ్జిలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదు ?
- జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారి, ఎస్పీ చొరవ తీసుకోవాలి

*ములుగు, ప్రభాతవార్త :*
ములుగు జిల్లాలో ఇసుక మాఫియా దందాలో మైనింగ్ అధికారుల పాత్ర స్పష్టంగా కనిపిస్తుంది. ఇసుక మాఫియాలో జరిగే అక్రమ దందాను అరికట్టాల్సిన అధికారులే పట్టించు కోవడం లేదనే విమర్శలు బలంగా

2లో..



# విద్యకు పెద్దపీట..!

- విద్యాబలోపేతానికి చర్యలు తీసుకుంటున్న సీఎం
- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ నగరంలోని ఖిలావరంగల్‌లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఏబీ పోర్ట్)లో బుధవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్

16 పేజీలో






# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**ఎంపీ కడియం కావ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*
జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక వర్గంలోని ఛాగల్ జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన బడిబాట కార్యక్రమంలో

16లో













# ఇసుక దందాలో మైనింగ్ అధికారుల మాయాజాలం



**వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :**

వినిపిస్తున్నాయి. ప్రధానంగా క్వారీలను నిబంధనల మేరకు నడిపించాల్సిన మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు అక్రమ వసూళ్లకు పాల్పడుతూ ఇసుక లారీల యజమానులను దోచుకుంటున్నారు. అధికారుల అండ చూసుకొని క్వారీల నిర్వాహకులకు అడ్డు అదుపు లేకుండా పోవడంతో ఇసుక లారీల యజమానులు తీవ్రంగా అవస్థలు పడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం, ములుగు జిల్లాలోని ఏటూరునాగారం గోదావరి నది పరివాహక ప్రాంతాలలో సుమారు 50 వరకు క్వారీల నిర్వహణ జరుగుతుంది. క్వారీల వద్ద లారీ లోడ్ చేయాలంటే ఒక్కొక్క లారీకి సుమారు రూ. 5 వేల నుండి 8 వేల వరకు లారీ యజమానుల నుండి క్వారీల నిర్వాహకులు అక్రమంగా చెల్లించుకోవాల్సిందే. లారీ యజమానులు క్వారీల నిర్వాహకులకు అక్రమంగా డబ్బులు చెల్లించకుంటే లారీలలో ఇసుక లోడు నింపకుండా ప్రక్కన పెడుతున్నారు. ఆన్‌లైన్ లో ఇసుక కోసం డిడిలు తీసిన లారీల యజమానులు ఏటూరునాగారం గోదావరి క్వారీల నుండి ఇసుకను హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. అయితే క్వారీల వద్ద జరిగే తంతు వేరేగా ఉండటంతో ఇసుక లారీల యజమానులు తీవ్ర స్థాయిలో ఆందోళన చెందుతున్నారు. సుమారు 1500 నుండి 2 వేల వరకు ఇసుక లారీలు ఉండగా అందులో కొన్ని 16 టైర్లు, 14 టైర్లు, మరికొన్ని 12 టైర్ల లారీలు ఉన్నాయి. 16 టైర్ల లారీకైతే 36 టన్నుల ఇసుకకు అర్హత ఉండటంతో రూ. 14,500లు, 14 టైర్ల లారీకైతే 32 టన్నుల ఇసుకకు అర్హత ఉండటంతో రూ. 13,100 లు, 12 టైర్ల లారీకైతే 26 టన్నుల ఇసుక తరలింపుకు అర్హత కలిగి ఉండటంతో రూ. 11,500 లు చెల్లించాల్సి ఉంటుంది. నిబంధనల మేరకు ఆన్‌లైన్‌లో డీడీలు తీసిన ఇసుక లారీల యజమానులు ఆన్‌లైన్‌లో టిఎస్ఎంఎంఎస్ పేరున డీడీలు తీసుకొని క్వారీల వద్దకు వస్తారు. క్వారీల నిర్వాహకుల వారు ప్రతి రోజు ఇన్ని లారీలలో ఇసుక నింపడానికి ముందుగానే నిర్ధేశిస్తారు. డీడీలు తీసుకొని వచ్చిన లారీల యజమానులకు నిబంధనల ప్రకారం క్వారీల వద్ద నిర్వాహకులు ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా డీడీలకు అనుగుణంగా లారీ కెపాసిటీని బట్టి వెంటనే లోడ్ చేసి పంపించాలి. ఎలాగు జేసిబీలతోనే లారీల్లో ఇసుకను నింపుతున్నందున ప్రతి రోజు ఒక జేసిబి కనీసం 300 లారీలకు పైగానే లోడ్ చేయగలుగుతుంది. అయితే ఇక్కడే అసలు ట్విస్ట్ మొదలవుతుంది. ఇసుక లోడ్‌కు ఇచ్చిన లారీల యజమానులు వరుస క్రమంలో వస్తారు. అయితే ప్రతి లారీ యజమాని నుండి క్వారీ నిర్వాహకులు అదనంగా నిబంధనలకు విరుద్ధంగా రూ. 3500 లు వసూళ్లకు పాల్పడుతున్నారు. ఎవరైతే నిబంధనలకు విరుద్ధంగా అదనంగా రూ. 3,500 లు క్వారీ నిర్వాహకులకు చెల్లించకుంటే వారి లారీని ఇసుక లోడ్ చేయరు. అక్రమంగా ఎందుకు అదనంగా డబ్బులు చెల్లించాలి, ఇదేమని అడిగితే అది అంతే డబ్బులు చెల్లిస్తేనే ఇసుకను లోడ్ చేసేదని తేల్చి చెబుతుండటంతో నిస్సహాయులవుతున్నారు. క్వారీల యజమానులను గట్టిగా నిలదీస్తే ఆ లారీ యజమానులను బ్లాక్ లిస్టులో పెడుతుండటంతో విధిలేని పరిస్థితిలో డబ్బులు చెల్లిస్తున్నారు. ఇసుకకు డీడీ కట్టింది పోను రూ. 3500 లు, జేసిబి డ్రైవర్‌కు రూ. 500 లు, పట్టా వేసినందుకు రూ. 1000, గ్రామపంచాయతీ సెస్ కింద రూ. 100 నుండి రూ. 200 లు అదనంగా మరో రూ. 1000 వరకు వసూలు చేస్తున్నారు. ఒకవేళ లారీల యజమానులు క్వారీ నిర్వాహకులు ఎదురు తిరిగితే వారి లారీ కొన్ని సందర్భాల్లో వారం రోజుల వరకు లోడ్ చేయకుండా ప్రక్కన పెడతారు. ఇంకో ట్విస్ట్ ఏంటంటే క్వారీల నిర్వాహకులకు లారీల యజమానులు అదనంగా చెల్లించాల్సిన డబ్బులు చెల్లింపులు పోను, ప్రతి లారీలో అదనంగా రెండు లేదా మూడు బకెట్‌ల ఇసుక పోసుకోవాలి, ఒక బకెట్ పోసుకుంటే రూ. 2 వేలు చెల్లించాల్సిందే రెండు బకెట్‌లు పోసుకుంటే రూ. 4 వేలు, మూడు బకెట్‌లు పోయించు కుంటే రూ. 6 వేలు చెల్లించాల్సిందే. క్వారీల యజమానులు ఇదంతా లారీల యజ మానుల పై బలవంతంగా రుద్దు తున్నారు. అయితే ఇక్కడ వచ్చిన తిప్పలల్లా నిబంధనల ప్రకారం పోతే ఆ లారీ యజమానికి ఇసుక నింపకుండా జాప్యం చేస్తున్నారు. వే బిల్లు లేకుండా ఇసుక తరలింపు, ఓవర్ లోడ్‌తో ఇసుక లారీలు పోతున్నాయని వివిధ పత్రికల్లో కథనాలు రావడం, వివిధ రకాల ఫిర్యాదులు ములుగు జిల్లా ఎస్పీకి అందడంతో ఆయన గత నాలుగు రోజుల నుండి ములుగు జిల్లా లోని వివిధ పోలీసు స్టేషన్ ఎస్సైలకు, సిఐ లకు వాహనాలు చెకింగ్ చేయాలని ఆదేశించారు. ఎస్పీ ఆదేశం మేరకు ఇసుక లారీలను పోలీసులు స్పెషల్ డ్రైవ్ పేరుతో తనిఖీలు చేస్తున్నారు. కొన్ని లారీలు వే బిల్లులు లేకుండా పోవడం, మరికొన్ని ఓవర్ లోడ్‌తో ఉండటంతో పోలీసులు సుమారు 55 లారీలను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. అయితే ఒకప్పుడు ఇసుక తరలించే ట్రాక్టర్లు, లారీలను పోలీసులు అదుపులోకి తీసుకొని రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించగా అపరాధ రుసుముగా సుమారు. రూ. 5 వేల వరకు చలాను కట్టించుకొని వదిలేవారు. అలా కాకుండా ప్రస్తుతం నిబంధనలు మారడం, రెవెన్యూ కాకుండా మైనింగ్ అధికారులకు అప్పగించే నిబంధన సైతం రావడం జరిగింది. అప్పుడు పోలీసులు అదుపులోకి తీసుకున్న లారీలను మైనింగ్‌కు అప్పగిస్తే లారీల యజమానులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి నెలకొంది. ఈ విషయం ఏ విధంగా చేయాలనే దానిపై పోలీసులు ఉన్నతాధికారుల ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నారు.

**నిబంధనల ప్రకారమే క్వారీలు నిర్వహించాలి**
**ప్రతి క్వారీ వద్ద వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయాలి**
**అదనపు వసూళ్లు చేయకుండా చర్యలు తీసుకోవాలి**
**గోదావరి ఇసుక లారీల యజమానుల తీర్మాణం**

ములుగు జిల్లా గోదావరి ఇసుకను లారీలలో తరలించే విధానం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని లారీల యజమానులు అధికారులను కోరుతున్నారు. ఎన్నికల ముందు రెండు నెలలు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా ఇసుకను లారీలలో పోశారు. అయితే కొద్ది రోజుల నుండి ఇసుక రవాణలో క్వారీల యజమానులు నిబంధనలు పాటించడం లేదు. ఒక్కొక్క లారీకి అదనంగా సుమారు 8 వేల వరకు అక్రమంగా క్వారీ యజమానులు వసూళ్లకు పాల్పడుతుండటంతో లారీల యజమానులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇంత పెద్ద మొత్తంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తుండటంతో క్వారీల వద్ద కనీసం వే బ్రిడ్జిలు ఏర్పాటు చేయడం లేదు. ఒక వేళ వే బ్రిడ్జిలు ఏర్పాటు చేస్తే లారీలో ఇసుకను లోడ్ చేసిన తరువాత వే బ్రిడ్జిపై తూకం వేస్తే అధికంగా ఉన్న ఇసుకను అక్కడే తొలగించవచ్చు. జిల్లా కలెక్టర్, జిల్లా మైనింగ్ అధికారి, జిల్లా ఎస్పీ ఇప్పటికైనా స్పందించి ఇసుక క్వారీలలో వే బ్రిడ్జిలు ఏర్పాటు చేసి, అదనపు వసూళ్లు నిలిపివేయాలని, నిబంధనల మేరకే క్వారీలు నిర్వహణ జరిగేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## మేయర్, ఎమ్మెల్యే సమక్షంలో మంత్రికి వినతి పత్రం అందజేత

### మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ జేఏసి నాయకులు

**పోచమ్మ మైదాన్, జూన్ 12, ప్రభాతవార్త**

ఉద్యోగ కార్మికులకు అన్యాయం జరిగే విధంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) జిఓ నెంబర 970ని విడుదల చేసింది. ఈ జీఓను రద్దు చేసి మున్సిపల్ ఉద్యోగ, కార్మికులకు న్యాయం చేయాలని హన్మకొండలోని కుడా కార్యాలయంలో ఓ కార్యక్రమానికి హాజరైన మంత్రి కొండా సురేఖ, నగర మేయర్, బల్దియా కమిషనర్, ఎమ్మెల్యేలను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ జెఏసి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ జిఓ 970 విడుదల చేసిందని, ఈ జీఓలో నాన్ పిహెచ్ వర్కర్సు, హెచ్ వర్కర్సుని ఒకే కేటగిరి కింద తీసుకువచ్చిందని, కార్మికులకు కనీసం రూ. 16,600 వేతనాలు ఇవ్వాలని పేర్కొన్నారు. దీని కారణంగా 25 ఏండ్లుగా పని చేస్తున్న డ్రైవర్సు, కంప్యూటర్ ఆపరేటర్లు, వర్కు ఇన్స్‌పెక్టర్లు, బిల్ కలెక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. నిత్యావసర వస్తులు ధరలు విపరీతంగా పెరగడంతో కుటుం పోషణ, పిల్లల చదువులు, ఇంటి కిరాయిలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ఈ క్రమంలో వేతనాలు తగ్గించడం సరైందని కాదన్నారు. మున్సిపల్ కార్మికులు అనార్యోగం పాలై, వయస్సు పైబడిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులకు గతంలో అవకాశమిచ్చే విధానం కొనసాగించాలని కోరారు. తమరు



జోక్యం చేసుకుని తమ సమస్యలు పరిష్కరించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఔట్ సోర్సింగ్ జెఎసి అధ్యక్షులు పుల్లా రమేష్, నాయకులు జన్ను ప్రకాశ్, పాశం రవి యాదవ్, ఒరుగంటి జీవన్ కుమార్, మేకల దేవేందర్, నాగుల శ్రీకాంత్, క్రాంతి, ఆనందరావు, రాజేందర్, పైడి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు నివారణకు శాశ్వత ప్రాతిపదికన, దీర్ఘ కాలిక ప్రణాళికలు రూపొందించండి

### రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

### కలెక్టర్లు, మేయర్, కమిషనర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష

**పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త**

వరంగల్ నగరం భవిష్యతులో ముంపునకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన దీర్ఘకాలికంగా ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం హన్మకొండలోని కుడా కార్యాలయ సమావేశ మందిరంలో నగర మేయర్ గుండా సుధారాణి, శాసన సభ్యులు కెఆర్.నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్త పట్నాయక్, పి.ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, సంధ్యారాణిలతో కలిసి ముంపు నివారణ చర్యలు 66 డివిజన్‌లో అభివృద్ధి పనులు, మొక్కల పెంపకం, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కూలంకశంగా సమీక్షించి సమర్ధ నిర్వహనకు దిశా నిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే నేపథ్యంలో గతంలో నగరం ముంపునకు గురై ప్రజలు ఏవిధంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారో అలాంటి సమస్య తిరిగి పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో రెండు నెలల సమయం వృథగా పోయిందని, వర్షాకాలం సందర్భంగా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వరదలు సంభవించే క్రమంలో ప్రజలకు ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల అధికారులు సమన్వయం చేసుకుంటు నీరు నిల్వ ఉండకుండా ఏదో మార్గం గుండా బయటకు వెళ్లిపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో ఉన్న నాలాల నుంచి నివాసాల్లోకి మురుగు నీరు వస్తుందని ప్రజలు భావిస్తున్నారని, కాని నగరం బయట నుంచి వచ్చే వరద నీరు నగరంలోకి ప్రవేశించడం సమస్య ఏర్పడుతుందని, నగరంలోకి వచ్చే వరద నీటిని దారి మళ్లించే విధంగా సాంకేతికంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో కలెక్టర్లు ఆయా విభాగాల ఉన్నతాధికారులతో సంప్రదించాలన్నారు. సమస్య నివారణకు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు. వరంగల్ నగరంలో వరదల నేపథ్యంలో ఏర్పడ్డ పరిస్థితులు పునరావృతం కాకుండా ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని నగరంలో చురుకైన కలెక్టర్లు, ఉన్నతాధికారులు ఉన్నారని వారి సూచనలు పాటిస్తూ బల్దియా వ్యాప్తంగా ఉన్న శాసన సభ్యులు వారు ఇచ్చే సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని పరిష్కరించాలని, రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రిగా తనవంతు పూర్తి సహకారం ఉంటుందని, నగరాభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకు రావడానికి కృషి చేస్తానని మంత్రి తెలిపారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకుని బల్దియా తరుపున వరద ముంపునకు గురికాకుండా ఎలాంటి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో గతంలో 2022-23లో వరద ముంపును ఎదుర్కొవడానికి ఎలాంటి చరనయలు చేపట్టారో పవర్ పాయింట్ ప్రంజేంటేషన్ ద్వారా తెలిపారు. నగరంలో ఇప్పటికే డిజల్డింగ్ ప్రక్రియ, నాలాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, వడ్డెపల్లి నాలా నుంచి సమ్మయ్య నగర్, నయిం నగర్, మంగలి వాగు యుటి ఎస్ఆర్ఎస్‌పి కెనాల్ ఆ ప్రాంతం ఎలాంటి



వరద ముంపునకు గురి కాకుండా చర్యలు తీసుకోవడం జరిగిందని, భద్రకాళి నాలా బట్టుపల్లి, సాకరాసి కుంట నుంచి మొదలై 12 మోరీ ద్వారా భద్రకాళి నుంచి జిడబ్ల్యుఎంసి నుంచి కాకతీయ మ్యూజికల్ గార్డెన్స్, కాకతీయ కాలనీ ద్వారా నాగారం చెరువు వరకు వెళ్లుతుందని, ఇరిగేషన్ శాఖచే రూ. 158 కోట్ల వ్యయంతో పనులు కొనసాగుతున్నాయన్నారు. మరికొన్ని ప్రతిపాదనలు ప్రతిపాదించాల్సి అవసరం ఉందని, పోతన రోడ్డు నుంచి అలంకార్ మీదుగా యూటి వరకు నిర్మించాల్సిన అవసరం ఉందని, అందుకు రూ.200 కోట్లు అవసరం అవుతాయని మంత్రికి కమిషర్ వివరించారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. వడ్డేపల్లి చెరువు నుంచి ఊర చెరువు వరకు రూ. 60 కోట్ల వ్యయంతో డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేసన్ డిపార్టుమెంట్ వారికి మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులకు మంత్రి అడిగి తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలన్నారు. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పెద్దఎత్తున మెక్కలు పెంపకం, నగర సుందరీకరణకు చర్యలు చేపడుతున్నట్లు అందులో భాగంగా నగరంలో జంక్షన్లను గుర్తించడంతో పాటు వాటి విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారులోల, సెంట్రల్ మీడియంలో మొక్కలు పెంచేందు హెచ్‌ఎండిఏ హైదరాబాద్ అటవీ శాఖ నర్సరీల నుంచి 3.5 లక్షల మొక్కలు తీసుకోవడం జరిగిందని, ప్రణాళికబద్దంగా పెద్దఎత్తున నగరంలో నాటాలని మంత్రి కోరారు. జిడబ్ల్యుఎంసిలోని 217 కిలో మీటర్ల మేర స్ట్రేచ్ గుర్తించి విరివిగా మొక్కలు నాటేందుకు టెండర్లు పిలవడం జరిగిందని వారం రోజుల్లో ప్రారంభిస్తామని కమిషనర్ మంత్రి విరించారు. ఈ సమీక్షలో హైదరాబాద్ అటవీ శాఖ అధికారి కృష్ణ, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ ఆశోక్, జిడబ్ల్యుఎంసి వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖల ఉన్నత స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడులు

## 20లీటర్ల సారాయి ధ్వంసం

## ఎక్సైజ్ సిఐ చిరంజీవి

మహబూబాబాద్,జూన్12,ప్రభాతవార్త

మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని సలార్‌తండ, జగ్యతండా, డోర్నకల్ మండలంలోని గోల్లచర్లలో గుడుంబా స్థావరాలపై బుధవారం దాడులు నిర్వహించినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సిఐ జి.చిరంజీవి తెలిపారు. ఈ మేరకు 20లీటర్ల సారాయి ధ్వంసం చేసి ద్విచక్ర వాహనాన్ని స్వాదీనం చేసుకున్నామన్నారు. దీనికి బాధ్యుడైన టేకుల తండా గ్రామానికి చెందిన మాలోతు రవిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారు, అక్రమ రవాణా సమాచారం ఉంటే



8712659014 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, పోలీస్ సిబ్బంది మురళి, మనోహర్, రాజ్‌కుమార్, దయానా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

## డిపూటీ సీఎం భట్టికి, మంత్రి తుమ్మలకు ఐఎఫ్టియు, సిఐటియు ఆధ్వర్యంలో వినతి

కార్పొరేషన్, జూన్ 12, ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా కేంద్రంలో గవర్నమంట్ హాస్పటల్‌లో 259 మంది శానిటేషన్ గార్డెన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి దాదాపు మూడు నెలల నుండి వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు వై.విక్రమ్ పేర్కొన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు చెప్పిన ఫలితం లేకపోవడంతో ఈ రోజు జిల్లాకు విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టికి, మంత్రి తుమ్మలకు కార్మికులకు జీతాలు ఇవ్వాలని మంగళవారం వినతిపత్రం ఇవ్వటం జరిగింది. కార్మికులు మూడు నెలలు నుండి పస్తులతో పనిచేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని



కాపాడుతుంటే అధికారులు మాత్రం నిమ్మకి నీరెత్తినట్లు వ్యవహరించటం దారుణమన్నారు. వందలాది మంది ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ హాస్పిటల్ శుభ్రంగా ఉంచుతూ నిత్యం పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు అందించడంలో అధికారుల అలసత్వానికి నిదర్శనమని వారన్నారు.

కావున డిప్యూటీ సీఎం మంత్రి తుమ్మల వెంటనే జోక్యం చేసుకొని ప్రతి నెల కార్మికులకు జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా నాయకులు వై.విక్రమ్, అంబేద్కర్, వెంకట రమణ, ఆశోక్ ప్రసాద్, వెంకన్న, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మాది చేతల ప్రభుత్వం



## విద్యార్థుల ఆశయాలను నేరవేరుస్తాం

## గత ప్రభుత్వంలో విద్యను నిర్వీర్యం చేశారు

ఖమ్మం రూరల్, జూన్ 12, ప్రభాతవార్త:

మాది చేతల ప్రభుత్వం మాటలు చెప్పి మాయచేసే ప్రభుత్వం మాది కాదు. విద్యార్ధుల ఆశయాలు నేరవేర్చేందుకు వారి తల్లిదండ్రుల్లో సంతోషాన్ని చూసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని రాష్ట్ర సమాచార, పౌర సంబందాల, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నా రు. ఖమ్మం రూరల్ మండలం రామన్న పేటలో బుధవారం పాఠశాలల పున: ప్రారంభం మహోత్సవం సందర్భంగా ప్రభుత్వపాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్ధులకు నూతన యూనిఫామ్, పుస్తకాలు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం విస్మరించిన ఫలితంగానే విద్యార్ధులు ప్రైవేటు పాఠశాలల బాట పట్టారన్నారు. విద్యార్ధుల తల్లిదండ్రులు ఆశయం తాపత్రయంగానే మిగిలిందన్నారు. పేదవారికి అండగా ఉండాలని కాంగ్రెస్‌పార్టీ లక్ష్యమని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతిని విద్యకోసం ప్రభుత్వం రూ.652 కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని పేర్కొన్నారు. ప్రధాన ప్రతిపక్షాలు నోరు జారే ముందు ఆత్మపరిశీలన చేసుకో వాలన్నారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లు ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ నాయకులు,స్కూల్ ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య హుండీ ఆదాయం

## రూ.1,68,54,129లు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి హుండీ ఆదాయాన్ని బుధవారం చిత్రకూట మండపంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి సమక్షంలో అధికారులు, సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం రూ.1,68,54,129లు సమకూరిందని, వీటిలో బంగారం 117 గ్రాములు, వెండి 1.300 గ్రామాలు వచ్చిందని, అదేవిధంగా ఫారెన్ కరెన్సీలు అయిన యూఎస్ డాలర్స్ 557, కథర్ రియాల్స్ 5, ఇంగ్లాండ్ ఫౌండ్స్ 20, ఫిలిఫైన్స్ పిసో 20, నేపాల్ రుపీస్ 950, యూఏఈ ధిరాన్స్ 20, మలేషియా రింగిట్స్ 14, ఆస్ట్రేలియా డాలర్స్ 60, కెనడా డాలర్స్ 20లు వచ్చాయని వెల్లడించారు. హుండీను చివరి సారిగా మే 2వ తేదీన తెరిచి లెక్కించడం జరిగిందని, 41 రోజులు ఆదాయం రూ.1,68,54,129లు సమకూరిందని తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్ తో పాడి గేదే మృతి

గణపురం, జూన్ 12, ప్రభాతవార్త



మండలంలోని ధర్మారావుపేట గ్రామానికి చెందిన రైతు సర్వ రాజయ్యకు చెందిన పాడి గేదే బుధవారం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. బాధిత రైతు కథనం ప్రకారం రోజు మేతకు వెళ్లే విధంగా బుధవారం కూడాఆ గేదేలు ధర్మారావుపేట శివారు బుద్దారపోని కుంట సమీపంలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్దకు వెళ్లగా విద్యుత్ షాక్ తగిలి పాడి గేదే అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధిత రైతు రాజయ్య తెలిపారు. పాడి గేద విలువ సుమారు 60 వేలు ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశాడు. సంఘటన స్థలాన్ని విద్యుత్ శాఖ సిబ్బంది పరిశీలించి పంచనామా నిర్వహించారు.

# రమణీయంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం రమణీయంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సే నపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహా సంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.





# పిల్లలు ఉండాల్సింది బడిలో కానీ పనిలో కాదు

**-జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి**

ప్రభాత వార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి



పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించాలని వార బడిలో ఉండాలి కానీ పనిలో కాదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ...ఎన్ని కష్టాలు వచ్చినా సరే పిల్లలు చదువును మధ్యలో ఆపకూడదు అని సూచించారు. బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ప్రారంభం అయినప్పటి నుండి బాల కార్మికులు చాలా వరకు తగ్గినారని, పూర్తి స్థాయిలో ఆ వ్యవస్థను నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందని జడ్జి గారు అన్నారు. బాలల చట్టాలకు సంబందించి ఏదైనా న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థను నేరుగా సంప్రదించాలని జడ్జి తెలిపారు. విద్య సంవత్సరం ప్రారంభం అయిన వేళ ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించే కార్యక్రమం వేగంగా జరగాలని జడ్జి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కూనూరి సురేష్ కుమార్, కార్యదర్శి బల్లా మహేందర్, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ప్రియాంక, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి ప్రసన్న, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్, న్యాయవాదులు రత్నం కిరణ్, వేషాల అనిల్, నీలం ప్రశాంత్, రావుల రమేష్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ములుగుపల్లి పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ

**-హాజరైన యం.ఆర్.ఓ. శ్రీనివాస్**

మహాముత్తారం, జూన్ 12, ప్రభాతవార్త



జెడ్పిహెచ్ఎస్ ములుగుపల్లి పాఠశాలలో నీట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహాముత్తారం మండల మేజిస్ట్రేట్ అండ్ మండల రెవెన్యూ ఆఫీసర్ శ్రీ దండు శ్రీనివాస్ గారు విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు టెక్స్ట్ బుక్స్ పంపిణీ చేసి విద్యార్థులందరూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యాబుద్ధులు నేర్చుకొని ఉన్నత స్థానం పొందాలని అభిలాషించారనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి గారు తెలియచేసినారు. ఉపాధ్యాయులు రాజేంద్ర ప్రసాద్, అనిల్, సక్కరాం నాయక్, రమేష్, వెంకటేష్ మరియు గ్రామ కార్యదర్శి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో చేరండి

**-విద్యార్థులకు అవగాహన కల్పించిన అధ్యాపకలు**

కాళేశ్వరం, జూన్ 12, ప్రభాతవార్త

మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేందుకు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థి విద్యార్థినిలు మండల కేంద్రంలోని డిగ్రీ కళాశాలలో చేరేందుకు ఆసక్తి కనబరచాలని కళాశాల అధ్యాపకులు అన్నారు. బుధవారం రోజున కాళేశ్వరం పుసుకుపల్లి, మద్దులల్లి, కుదురుపల్లిలో, భ్రుత్వ కళాశాలకు చెందిన వంగపల్లి పర్శరాములు కాంపెల్లి మున్నయ్య, శాఖమూర్తి రవీందర్, అధ్యాపకుల బృందరం ఆయా గ్రామాలలో పర్యటించి ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్తులను కలిసి కళాశాల గురించి అవగాహన కల్పిస్తూ దోస్త్ రెండో విడత ప్రక్రియలో డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొందేందుకు అవగాహన కల్పించారు. కళాశాలలో బోధించే కోర్సులు వివరాలు అధ్యాపకుల విద్యా అర్హతలు గురించి తెలియజేశారు. ఈ ప్రచారంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## అధ్యాపకురాలిని సన్మానించిన జడ్పీటీసీ

కాళేశ్వరం (మహాదేవపూర్), జూన్ 12, ప్రభాతవార్త



జాతీయ స్థాయిలో నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీ ఎడిటర్ గా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలు ఎంపికైనా సందర్భంగా జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ రజితను శాలువాతో బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి అరుణ శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో విధులు నిర్వర్తించే మహిళ అధ్యాపకురాలు జాతీయ స్థాయిలో నాలెడ్జ్ రీసెర్చ్ అకాడమీలో ఎడిటర్ గా ఎంపిక అవ్వడం గర్వకారణం అని ప్రశంచించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయకుమార్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంఈఓ రఘుపతి**

చిట్యాల, జూన్ 12, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందిస్తుందని, ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల సద్విని యోగం, చేసుకోవాలని ఎంఈఓ కోడెపాక రఘుపతి పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు, నోట్ బుక్లు పంపిణీ చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కటకూరి పద్మా నరేందర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరం కల్పన ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖానాపురంలో ఉచిత వైద్య శిబిరం

ఖానాపురం, జూన్ 12, ప్రభాతవార్త

అజార హాస్పిటల్ హన్మకొండ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో నేడు నిష్టాయితులైన వైద్యులచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అజారా హాస్పిటల్ నర్సంపేట ఏరియా మేనేజర్ వడ్డే రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో గ్రామీణ ప్రాంత ప్రజలకు పెరుగుతున్న అనారోగ్య సమస్యల పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు నిర్వహించనున్నట్లు, గుండెకు సంబందించిన పరీక్షలతో పాటు బీపీ, షుగర్ లాంటి పరీక్షలు కూడా నిర్వహించి రోగులకు ఉచితంగా మందులు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## 'వార్త' ఎఫెక్ట్

**-తక్షణమే స్పందించిన మిషన్ భగీరథ అధికారులు**

**-ఆరెవాగు బ్రిడ్జిపై లీకేజీ నిలిపివేత**

మల్హర్‌రావు, జూన్ 12, ప్రభాతవార్త



మండలంలో మల్లారం గ్రామపంచాయితీ పరిధిలో ఆరె వాగు వంతేనపై మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ అవడంతో నీరు నిలిచి ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వార్త పత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించి బుధవారం మిషన్ భగీరథ అధికారులు యుద్ద ప్రాతిపదికన పైప్‌లైన్ లీకేజ్ ఆరికట్టి వంతేన పై నీరు నిలువకుండా చేశారు. ఇదేవిధంగా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి వంతెనపై గుంతలు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేసిన వార్తకు ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సిపిఎం పార్టీ జిల్లా శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

**-సిపిఎం మహాముత్తారం మండల కార్యదర్శి పోలం చిన రాజేందర్**

మహాముత్తారం, జూన్ 12, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలో సిపిఎం పార్టీ మహాముత్తారం మండల కార్యదర్శి పోలం చిన రాజేందర్ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఐఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14, 15 తేదిలలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు మహాముత్తారం మండల కేంద్రంలోని శిక్షణ తరగతులకు సంబంధించిన కరపత్రాలను రిలీజ్ చేసి జయపద్రం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మహా ముత్తారం మండల కార్యదర్శి పోలం చిన రాజేందర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం అనేక పోరాటాల నిర్వహించామని వారన్నారు. రైతులు మహిళలు యువకులు విద్యార్థులు వ్యవసాయ కూలీలు ఆదివాసీల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం నిర్వహించేందుకు ఈ జిల్లాలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని ఈ నెల 14, 15 తేదిలలో జరగవబోయే రాజకీయ శిక్షణ తరగతులకు జిల్లా నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో హాజరవుతున్నట్లు వారు తెలియజేశారు. జిల్లా ప్రజానికమంతా తమ వంతు ఆర్థిక సహాయంగా విరివిగా విరాళాలు అందించి. భవిష్యత్ తరాలకు ఊతమిచ్చే విధంగా ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మానేటి బాపు గుండం సన్నీ హమాలీ సంఘం అధ్యక్షులు గుండపు సమ్మయ్య గుండపు బన్నీ తదితరులు పాల్గొన్నారు.



# నీట్ పరీక్ష పేపర్ లీకేజిపై విచారణ జరపాలి

**-ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలి**

ప్రభాతవార్త- బాలసముద్రం:

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు రాస్తారోకో చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వారు మాట్లాడుతూ మే 5న పరీక్షలను నిర్వహించడం జరిగింది. దాదాపు దేశవ్యాప్తంగా 24లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని



విద్యార్థులు, విద్యార్థిని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకే 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారు అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలల్లో షూ, టై, బెల్ట్ పాఠ్యపుస్తకాల దందా బందు చేయాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈవో, డీఈవో పోస్టులను వెంటనే భర్తీ చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని పెండింగ్లో ఉన్న రియంబర్మెంట్ స్కాలర్‌షిప్స్ వెటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, శ్రీపతి వినయ్, దేవరాజుల శివ, రిషిత, రేష్మ, దీప్తి, వైష్ణవి, ప్రియాంక, అనూష, ఐశ్వర్య, రాము, రాజులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన తాత్కాలికమే

**-రాబోయే కాలంలో బిఆర్ఎస్ వైపే తెలంగాణ ప్రజలు**

**-మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి**

పరకాల-ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి 60ఏళ్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన బిఆర్ఎస్ వైపే తెలంగాణ ప్రజలంతా నిలబడనున్నారని పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి జోష్యం చెప్పారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎడతెరిపిలేని తెలంగాణ ఉద్యమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేసి తెలంగాణ రాష్ట్ర ప్రజల 60ఏళ్ల కలను సాకారం చేసిన అధినేత కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వేలాది కోట్లు వెచ్చించి ప్రాజెక్టులను నిర్మించి సాగునీరు అందించి దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు పరిచి ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు నేటి సీఎం రేవంత్ రెడ్డి మాటలకు, ప్రసంగానికి రాష్ట్ర ప్రజలు క్షణికావేశానికిలోనై కాంగ్రెస్ వైపు మొగ్గుచూపే పట్టం కట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి 6 నెలలు పూర్తయినప్పటికీ నేటికి ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు పరచడంలో విఫలమైందని విమర్శించారు. దీంతో



ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై రాష్ట్ర వ్యాప్తంగా విసుగెత్తిపోతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పాలన తాత్కాలికంగానే ఉంటుందని ఆ య [illegible] తెలిపారు. సాధించుకున్న రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రజలను రెచ్చగొట్టే పదజాలంతో గద్దెనెక్కి ప్రజల సంక్షేమాన్ని విస్మరించడం శోచనీయమని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని తెచ్చిపెట్టిన బిఆర్ఎస్ వైపే ప్రజలు నిలుస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం చెక్కుకు విలువ లేదా?

**-టిజీఎస్ ఆర్టీసి కార్మికులు ఆవేదన**

ప్రభాతవార్త- బాలసముద్రం:

2013 పీఆర్సీ బాకాయిలు 50 శాతం బాండ్ల డబ్బులకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 2024 ఫిబ్రవరి 10న హైదరాబాద్‌లో కొత్త బస్సుల ప్రారంభోత్సవం సందర్భంగా యాజమాన్యంకి 281 కోట్ల చెక్కును అందించారని, కానీ వాటిలో కేవలం 81 కోట్లు మాత్రమే రిఈజ్ అవ్వడం వలన డ్రైవర్ల వరకే ఆ బాండ్ల డబ్బులు యాజమాన్యం అందించిందని, మిగతా కార్మిక వర్గానికి ఇవ్వలేదని, ముఖ్యమంత్రి ఇచ్చిన చెక్కులో 200 కోట్లు ప్రభుత్వం ఆర్టీసికి చెల్లించాల్సి ఉందని దీనిని బట్టి ముఖ్యమంత్రి చెక్కుకే విలువ లేదా అంటూ ఆర్టీసి కార్మికులు తమ ఆవేదనని, అసహనాన్ని తెలియజేశారు. ప్రభుత్వాధినేత చెక్కుకే విలువల లేకపోతే ఇంకెవరికి ఉంటుందని ఆర్టీసి కార్మికులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం రావడానికి ఆర్టీసి కార్మికులు ఎక్కడి బస్సులను అక్కడే నిలిపివేసి తమన నిరసనను తెలియజేసి ప్రజాజీవనాన్ని స్థంబింప చేసి అప్పటి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ ఇచ్చే విధంగా ఉద్యమం చేసిన ఆర్టీసి కార్మికులకు తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు దాటిన ఇప్పటి వరకు అన్యాయమే జరిగింది తప్పా న్యాయం జరుగలేదని తెలంగాణ ఆర్టీసి ఉద్యోగులు ప్రభాతవార్తకు తెలియజేశారు. అసలు ఏ సంస్థకు లేని విధంగా మాకు ఏ ప్రభుత్వం వచ్చినా అన్యాయమే చేస్తూనే ఉందని వారు వాపోయారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక బాదలు పడ్డామని 2013 పిఆర్సీ తర్వాత ఇప్పటి వరకు ఒక్క పీఆర్సీ కూడా లేదని, కేవలం మూడు నెలల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం 2017 పీఆర్సీ అంటూ గతంలో మాకు ఉన్న 16 శాతం ఐఆర్‌కి మరో ఐదు శాతం కలిపి 21 శాతం ఇస్తున్నట్లు కంటితుడుపుగా పీఆర్సీ ప్రకటించిందని, కనీసం వాటి ఏరియల్స్‌పై ఎటువంటి వివరణ ఇవ్వలేదని అన్నారు. మరో పక్క బిఆర్ఎస్ ప్రభుత్వం గత ప్రభుత్వం జులైలో ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేసినట్లే చేసి పక్కకు పెట్టిందని దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత వరకు అపాయింటెడ్ డే ప్రకటించక పోవడాన్ని బట్టి ఓడ ఎక్కేదాక ఓడ మల్లన్న, ఓడ ఎక్కిన తర్వాత బోడ మల్లన్న అన్నట్లు ఈ ప్రభుత్వ విధానం ఉందని ఆర్టీసి కార్మికులు తమ అభిప్రాయాన్ని ప్రభాతవార్తకు వెలిబుచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని తట్టుకోలేక కాంగ్రెస్ ప్రభుత్వానికి యావత్ ఆర్టీసి వర్గం కుటుంబ సభ్యులు బంధు వర్గాలతో ఓటు వేయించి ప్రచారం చేయడం కూడా జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి శక్తి వంచన లేకుండా కృషి చేశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫేస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసి కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని యూనియన్లను అనుమతిస్తామని ఇంకా అనేక వాగ్ధానాలను కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫేస్టోలో పెట్టడం వలన ఆర్టీసి కార్మికులు సంతోషించి కాంగ్రెస్ ప్రభుత్వం రావడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆరు నెలలు దాటిన ఇప్పటి వరకు మేనిఫేస్టోలో పెట్టిన ఆర్టీసి కార్మికుల సంబందించి ఏ ఒక్కటికి అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసి కార్మికులకు సంబంధించి మేనిఫేస్టోలో పెట్టిన విషయాలను వెంటనే అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి పూనుకోవాలని యావత్ తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి ఉద్యోగులు కోరుతున్నట్లు ప్రభాతవార్తకు తెలియజేశారు. లేని పక్షంలో ప్రభుత్వ వైఖరికి నిరసనగా పెద్ద ఎత్తున ఆర్టీసి కార్మికులు యూనియన్లకు అతీతంగా ఉద్యమం చేపట్టే అవకాశం ఉందని తెలుస్తుంది.




## వరంగల్ నుండి నిజామాబాద్‌కు ప్రతి పది నిమిషాలకు ఒక బస్సు

**-రీజినల్ మేనేజర్ జే.శ్రీలత**



ప్రభాతవార్త- బాలసముద్రం:

వరంగల్ నుండి నిజామాబాద్‌కు ఉదయం 4.15 గంటల నుండి రాత్రి 8గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు రాత్రి 8గంటల నుండి 11 గంటల వరకు ప్రతి అరకగంటకు ఒక బస్సు ప్రయాణికుల సౌకర్యార్థం నడుతున్నట్లు వరంగల్ రీజినల్ మేనేజర్ జే.శ్రీలత ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యం కల్పించే దిశగా వరంగల్ నుంచి నిజామాబాద్‌కు 12 డిలాక్స్ బస్సులు అదనంగా నడుపబడునని అన్నారు. ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని డిలాక్స్ బస్సులలో ప్రయాణించి ఆర్టీసిని ఆదరించాలని వరంగల్ నుండి నిజామాబాద్‌కి 340 రూపాయలు, కరీంనగర్ నుండి నిజామాబాద్‌కి 230 రూపాయలు కరీంనగర్ నుండి నిజామాబాద్‌కి 230 రూపాయలు హనుమకొండ నుండి కరీంనగర్‌కి 120 రూపాయలు ఉన్నట్లు తెలిపారు.

## వరద నియంత్రణ చర్యలను వేగవంతం చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:

హనుమకొండలోని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ(కూడా) కార్యాలయంలో వరంగల్ నగరంలోని 66వ డివిజన్లలో వరద నివారణ చర్యల గురించి రివ్యూ మీటింగ్ మున్సిపల్ కమీషనర్ అశ్వినితానాజీ వాకిడే ఆధ్వర్యంలో నిర్వహించారు. వరంగల్ నగరంలోని పలు కాలనీలకు సంబంధించిన వరద సమస్యల గురించి వరంగల్ నగర కమీషనర్ అశ్విని తానాజీ వాకిడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖతో పాటు వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తాపట్నాయక్, ప్రవీణ్య, నగర కమీషనర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## నైరుతి పవనమా...నీ జాడ ఏదీ

**-నింగికేసి చూస్తున్న జనాలు**

**-ఊపిరి సలపనివ్వని ఉష్ణోగ్రత**

పరకాల-ప్రభాతవార్త:

రోహిణి కార్తె చివరి దశలో ఒకసారి కురసిన వర్షం తప్ప నైరుతి రుతుపవనాల జాడ లేకుండా పోయింది. ఆ ఒక్క వర్షానికి రైతులు దుక్కులు తున్ని సేద్యానికి సన్నద్ధమయ్యారు. ఇదే అదునుగా పత్తి విత్తనాలు కూడా విత్తడం జరిగింది. రేపు మాపు నైరుతి రుతుపవనాలు వస్తాయన్న వాతావరణ శాక సూచనల మేరకు ముందస్తుగానే విత్తనాలు విత్తడం గమనార్హం. అవి విత్తనాలు పోగుంటలు పాలు కాకుండా ఉండేందుకు వాటికి నీళ్ల పోస్తున్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగిపోవడం తప్ప వాతావరణం చల్లబడే పరిస్థితిలో లేకుండా పోయాయి. ఎదురుగాలు వీచినప్పుడు, తెప్పలుగా మబ్బులు కమ్మినప్పుడు వర్షం వస్తుందేమోనని జనం నింగికేసి ఆశతో చూస్తున్నారు. వర్షాకాలం ప్రారంభ సమయంలోనూ ఎండకాలం కంటే అధిక ఉష్ణోగ్రతలు ఊపిరి స్వల్పనివ్వకుండా ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. కొందరు ఎండ దాటికి సొమ్మసిల్లి పోతున్నారు. మరికొందరు పేల్చుకొచ్చినట్లుయి వాంతులు చేసుకుంటున్నారు. కాగా వేసవి తాపానికి జనం బయటికి రావడానికి గడుస్తున్నారు. ఒక్క వర్షం కురిస్తే చాలు భగవంతుడా అంటూ అలమటిస్తున్నారు.

## నేడు అభినందన సభ

పరకాల, జూన్ 12, ప్రభాతవార్త

వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య అభినందన సభ ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం పట్టణంలోని లలితా కన్వెన్షన్ హాల్‌లో ఉదయం 10గంటలకు జరుగనున్నట్లు పేర్కొన్నారు. కడియం కావ్య ఇటీవల వరంగల్ ఎంపీగా గెలుపొందిన సందర్భంగా పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాట్లు చేశారు. లలితా కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఎంపీ కావ్య అభినందన సభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ములుగు కలెక్టర్‌ను సన్మానించిన టీఎన్జీవోస్



**ప్రశాంత వాతావరణంలో ఎంపీ ఎన్నికలు**

**ఎన్నిలక సిబ్బందికి సౌకర్యాలు కల్పించిన కలెక్టర్**

**టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు**

**టీఎన్జీవోస్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య**

**ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :** మహబూబాబాద్ ఎంపీ ఎన్నికలను ములుగు జిల్లాలో ఎంతో సమర్థవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించిన ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా మరియు జేఏసీ చైర్మన్ పోలు రాజు ఆధ్వర్యంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి, మెమొంటో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ ములుగు జిల్లా కలెక్టర్ ఎంతో సంయమనం, ఓర్పుతో ఉద్యోగులను చైతన్య పరుస్తూ ఎంపీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉద్యోగులకు సకల సౌకర్యాలు కల్పించారని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో తామంతా ప్రత్యేక శ్రద్ధతో ప్రభుత్వ కార్యక్రమాలు చేపడుతామని, సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా కలెక్టర్‌కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, కోశాధికారి భూక్య లాల్ నాయక్, వైస్ ప్రసిడెంట్ రమాదేవి, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు ఎనగుందుల సునీత, ములుగు యూనిట్ అధ్యక్షులు టి. ప్రదీప్, రాంగోపాల్, పిట్టల రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు

**అమ్మ ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో సకల సౌకర్యాలకు అభివృద్ధి పనులు**

**వెంకటాపూర్ స్పెషలాఫీసర్ శ్రీనివాస్**

**పిల్లల అభివృద్ధికి తల్లి ఒడి,బడి,గుడి ప్రధానం**

**వెంకటాపూర్ పంచాయతీ కార్యదర్శి దామోదర్**



**వెంకటాపూర్, జూన్ 12, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హులైన ఉపాధ్యాయుల ఉత్తమ బోధనతో విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా తీర్చిదిద్దబడుతుందని వెంకటాపూర్ స్పెషలాఫీసర్ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ నూతన ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా నిధులు మంజూరు చేసి మౌళిక వసతులు ఏర్పాటు చేశారని దాదాపు అన్ని పాఠశాలల్లో పూర్తి కావచ్చాయని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఎంతో మంది ఉన్నత ప్రభుత్వ ఉద్యోగాలైన జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లుగా స్థిరపడ్డారని అన్నారు. వెంకటాపూర్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులు మండలంలోనే కాకుండా జిల్లాలోనే టాపర్‌లుగా నిలిచారని వారికి తాను ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నానని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి దామోదర్ మాట్లాడుతూ పిల్లలకు మొదట తల్లి ఒడి, తరువాత బడి, ఆ తరువాత గుడి ప్రధానమని అన్నారు. విద్యార్థులు క్రమ శిక్షణతో మెలగాలని ప్రతి రోజు ఉదయాన్నే నిద్రలేచి చదువుకునే విద్యార్థులు ఉన్నతంగా ఎదుగుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. రాధిక, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సతేంద్రం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ ఫరీనా, సభ్యులు సుంకరి కుమార్, ఉపాధ్యాయులు జనగాం బాబురావు, సాంబయ్య, కిరణ్, మహేష్, అంబేద్కర్, సంధ్య, ఓదెల వేణు గోపాల్, నూనె ప్రవీణ, అడిచర్ల రాజయ్య, పోలు లావణ్య, కొంపల్లి జమున, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్ధికి కృషి చేశాం

**ఎంపిపి పడగల మానస**

**మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** తంగళ్ళపల్లి మండల అభివృద్ధికి ఎంతో కృషి చేశామని ఎంపిపి పడగల మానస అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పడగల మానస అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసి సభ్యులు పలు సమస్యలను లేవనెత్తగా అధికారులు స్పందిస్తూ సమాధానాలు ఇచ్చారు. మండల అభివృద్ధి కోసం జరిగే పనులపై చర్చించి, పలు అభివృద్ధి కార్యక్రమాలను సమావేశంలో ఆమోదించారు. ఈ సందర్భంగా ఎంపిపి పడగల మానస మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో ఎంపిపిగా మండలానికి ఎన్నో సేవలు చేశామని అన్నారు. మండలాన్ని అభివృద్ధి చేస్తూ అభివృద్ధిలో భాగస్వామ్యులు అయ్యామని అన్నారు. మండల ప్రజలకు ఎంపిపిగా సేవ చేసే అవకాశం కల్పించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాలలో కొనసాగుతామని అన్నారు. మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే కెటిఆర్ సహకారంతో మండలంలో కోట్ల రూపాయల నిధులు తీసుకు వచ్చి మండలాన్ని అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల కాలంలో సహకరించిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ జోగం రాజు, ఫ్యాక్స్ చైర్మన్‌లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, వైస్ ఎంపిపి జంగిటి అంజయ్య, ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



**ఎంపీపి ఆరెల్లి దేవక్క కొమురయ్య**

**రామగిరి-ప్రభాతవార్త**

కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రామగిరి ఎంపీపి ఆరెల్లి దేవక్క కొమురయ్య అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వెల్కమ్ బ్యాక్ టు స్కూల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందించడం జరుగుతుందని అన్నారు. అనుభవజ్ఞులు, అంకితభావం, ఉన్నత నైపుణ్యం తో కూడిన ఉపాధ్యాయులతో విద్యాభోధన జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిందిగా కోరారు. నూతనంగా పాఠశాలలో 15 మంది పిల్లలను వివిధ తరగతులలో అడ్మిషన్ చేయించి పిల్లలందరికి ఉచిత యూనిఫాంలు, నోట్‌బుక్స్, పాఠ్య పుస్తకాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వేగోళపు సదానందం, ఏపీసీ చైర్మన్ మన్నాల స్రవంతి, కార్యదర్శి రమ్య, ఎంపీఓ సమ్మిరెడ్డి, మాజీ సర్పంచ్ బోగె లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

# విద్యార్థులను, తల్లిదండ్రులను బొకేలతో ఆహ్వానించిన అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ

**విద్యార్థులను రెగ్యులర్‌గా పాఠశాలకు పంపించాలి**



**ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని బరిగలపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పున: ప్రారంభం రోజున విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కాయిత పద్మ కుమారస్వామి, ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ లు పుష్పగుచ్ఛాలతో పాఠశాలలోకి ఆహ్వానించారు. విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న మాట్లాడుతూ విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తెలిపారు. విద్యార్థులకు సిఎం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడి గ్రుడ్లు, రాగిజావ, నోటు పుస్తకాలు అందజేశారు. ప్రతి సంవత్సరం ఐదవ తరగతి, నాలుగవ తరగతి విద్యార్థులు పై చదువులకు గురుకుల, మోడల్ పాఠశాలలో సీట్లు సాధిస్తున్నారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు మాత్రమే పై చదువులలో రాణిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మౌనిక, స్వప్న, శ్రీధర్, వీరమ్మ, వరలక్ష్మి, సమ్మక్క లక్ష్మి, లలిత, అనసూర్య, గున్నక్క తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీల ప్రక్రియ సక్రమంగా కొనసాగించాలి

**టిఆర్‌టిఎఫ్ జిల్లా కమిటీ ములుగు**



**ములుగు, జూన్ 12, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘాల కో ఆర్డినేషన్ సమావేశంలో టిఆర్‌టిఎఫ్ సంఘ పక్షాన్నరు. కో ఆర్డినేషన్ సమావేశంలో టిఆర్‌టిఎఫ్ సంఘ పక్షాన డీఈఓ కు విన్నవించారు. అపోహలకు తావు లేకుండా బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని కోరనైనది. చాలా కాలం తరువాత ఉపాధ్యాయ లోకం బదిలీలు పదోన్నతులపై ఆశలు పెట్టుకున్నారని, ఈ సారైనా సజావుగా జరుగాలని తెలిపారు. ఎలాంటి సందేహాలు లేకుండా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కోరనైనది. పిఎస్ హెచ్‌ఎం పోస్టులు, బిఈడీ వారికి కాకుండా డిఈడి వారికి మాత్రమే కేటాయించడం సరికాదని అనారు. సీనియర్ ఉపాధ్యాయులు, జూనియర్ ఉపాధ్యాయులు కింద పనిచేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం పిఎస్ హెచ్‌ఎం పదోన్నతులను ఉపాధ్యాయులందరికీ వర్తించేలా చూడాలని జీవో జారీ చేయాలని ఆయన అన్నారు.

# నిరుపేద కుటుంబాలకు బియ్యం వితరణ

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన కుచన శ్రీనివాస్, ఇందిరానగర్‌కు చెందిన అన్నరాశి కనుకయ్యల కుటుంబాలకు మాజీ ఉప సర్పంచ్ పెద్దూరి తిరుపతి బియ్యం వితరణ చేశారు. ఈ సందర్భంగా సాయం అందించిన తిరుపతికి ఇరువురి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆసాని సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాపెల్లి ఆనందం, పర్శరాములు, భాస్కర్ రెడ్డి, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

# బడి గంట మోగింది...!

**తొలి రోజు అంతంతే**

**బడిబాట ద్వారా ఇప్పటికే అవగాహన**

**ఉచిత విద్య- అడ్మిషన్లు ప్రారంభం**

**గ్రామాల్లో ప్రచారం నిర్వహించిన అధికారులు**

**పరకాల- ప్రభాతవార్త:**

ఆటపాటలు, విహార యాత్రలు, బంధువుల ఇళ్లకు వెళ్లి వేసవి సెలువులు సరదాగా ఆనందంగా గడిపిన విద్యార్థులు తిరిగి పాఠశాలల మెట్టెక్కారు. ఒకటో తరగతిలో కొత్త దుస్తులతో, పుస్తకాల మోతతో తల్లిదండ్రులు వెంటబెట్టుకొని వెళుతుడగా, విద్యార్థి జీవితం మొదలు పెట్టేందుకు సంతోషంగానూ, మారం చేస్తూ, బిక్కుబిక్కుమంటూ బుడి బుడి నడకలతో వెళ్లే చిన్నారులు మొదలు 9వ తరగతి పూర్తి చేసుకొని స్కూల్ ఫైనల్లో పబ్లిక్ పరీక్షలు రాజేందుకు పదో తరగతికి వెళ్లే విద్యార్థులతో పాఠశాలలు మళ్లీ కళకళలాడయాయి. తొలి రోజు మాత్రం ఆశించిన విధంగా విద్యార్థులు హాజరుకాలేదు.

**కొత్తగా విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్....**

ప్రభుత్వ పాఠశాలలు సాధించిన ప్రగతి, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు, గుణాత్మక విద్యాభోధనాంశాలు వివరించి విద్యార్థులను పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట కార్యక్రమాన్ని విద్యాశాఖ చేపట్టింది. ఈ కార్యక్రమం బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి బడిఈడు పిల్లలను సర్కార్ బడుల్లో చేర్పించడమే లక్ష్యంగా సాగుతోంది. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నూతనంగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

**ప్రైవేటు పాఠశాలల కాసుల చందా...**

ప్రైవేటు రంగంలో విద్యా సంస్థలు ప్రాథమిక పాఠశాల నుంచి హైస్కూల్ వరకు తరగతులు నిర్వహిస్తున్నాయి. ఏటాలాగే ఈ సారి కాసుల దందాకు తెరలేపాయి. నెల రోజుల నుంచే అడ్మీషన్లు ప్రారంభించగా, వారం ముందు నుంచే తరగతులు కూడా మొదలు పెట్టాయి. వివిధ రకాల పేర్లతో కార్పొరేట్ సంస్థలు ఇష్టారాజ్యంగా ఫీజులు పిండేస్తున్నాయి. ఎల్‌కేజీ నుంచి పదో తరగతి వరకు వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. డే స్కాలర్స్ (నాన్ రెసిడెన్షియల్) రెసిడెన్షియల్ నిర్వహిస్తూ అదనంగా డబ్బు దండుకుంటున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. దీనిపై విద్యాశాఖ అధికారులకు పిర్యాదులు చేసినా ప్రయోజనం లేకుండా పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థి సంఘాలు సైతం నామమాత్రపు ఆందోళనలతో సరిపెడుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.





## ఎల్లమ్మ పట్నాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, ప్రభాతవార్త.**

మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఎల్లమ్మ, భీరన్న పట్నాల మహోత్సవంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తల్లి దయ వలన గ్రామం సుబిక్షంగా ఉండి, సకాలంలో వర్షాలు పడి రైతులు పండించిన పంట అధిక దిగుబడి రావాలని తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిలుక సతీష్, గడ్డం అనిల్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలి

**సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య**



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

సింగరేణి పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1వ గనిలో యూనియన్ గేట్ మీటింగ్ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి లో పని చేస్తున్న కార్మికులకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన వాస్తవ లాభాలపైన 40శాతం వాటా జాప్యం లేకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పిల్లల చదువుల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో జాప్యం లేకుండా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి పరిశ్రమలో తరుచూ జరుగుతున్న ప్రమాదాల నివారణకు నిర్మూలనకు రక్షణ కమిటీలలో జాతీయ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, సేఫ్టీ ట్రైపార్టిటెడ్ సమావేశాలలో ఇచ్చిన నిబంధనలు పాటించాలని డిమాండ్‌చేశారు. సింగరేణి కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రాపిడి గ్రావిటి ఫిల్టరైజేషన్ ద్వారా తాగునీరు అందించాలని, కార్మికుల రోగాల బారీ నుంచి కాపాడాలని విజ్ఞప్తి చేశారు. సింగరేణి కార్మికుల మెరుగైన విద్య కోసం సిబిఎస్ఇ సిలబస్ సింగరేణి పాఠశాలలో ప్రవేశ పెట్టుటకు త్వరలోనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ త్వరలో జరుగనున్న సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం యూనియన్‌లో చేరిన వెంకటేష్, మహేష్అనే కార్మికులకు ఆయన కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో నాయకులు ఆకుల హరిణ్, వై.సారంగపాణి, జి.నరిసింహులు, చెన్న సతీష్, సంఘాని సాంబయ్య, ఎల్లావుల కోటయ్య, చిగురు లక్ష్మణ్, సుంకరి నరేష్, గూడెపు వినోద్, గడ్డం సురేష్ తదితరులున్నారు.

## పశువుల, కూరగాయల సంత వేలం పాట

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**

మండలంలోని గర్రెపల్లి గ్రామంలో బుధవారం మండల పంచాయతీ అధికారి ఫయాజ్ అలీ ఆధ్వర్యంలో సంవత్సరంకు గాను పశువుల సంత, కూరగాయల సంత వేలం నిర్వహించారు. వేలంలో పశువుల సంతకు అత్యధికంగా దీకొండ శ్రీనివాస్ 4లక్షల 45వేల 500 రూపాయలకు వేలం పాట పాడి కైవసం చేసుకోగా, కూరగా యల సంతకు పడాల రంగస్వామి 36వేలకు వేలం పాట పాడి కైవసం చేసుకున్నా రు. ఈ కార్యక్రమంలో గర్రెపల్లి ప్రత్యేక అధికారి,ఎంపిడిఓ దివ్య దర్శన రావు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ వెంకన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.








## బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఎస్సీ విద్యార్థుల నుంచి ఆహ్వానం

**జనగామ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త :**

జిల్లాలో బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఎంపిక చేసేందుకు ఎస్సీ విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కె.దయానంద రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25విద్యాసంవత్సరంలో పాఠశాలల్లో ప్రవేశం కల్పించేందుకు ఆసక్తిగల షెడ్యూల్ కులములకు చెందిన విద్యార్థిని విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలియచేశారు. 1వ తరగతిలో డే స్కాలర్‌లో చేరేందుకు 18సీట్లు ఉన్నాయని, అలాగే రెసిడెన్షియల్ గా 5వ తరగతిలో చేరేందుకు 31సీట్లు ఉన్నందున త్వరితగతిన దరఖాస్తులు అందచేయాలని ఆమె కోరారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకు రావాలి

**విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు పరచాలి**



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు రావాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రైవేట్, కారొ ్పరేట్ విద్యా సంస్థలలో ఫీజుల నియంత్రణ లేకుండా పోయిందని, వచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి సంవత్సరం ఫీజులను పరిమితికి మంచి పెంచి వసూలు చేస్తున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల నియంత్రణచట్టాన్ని తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలలో పాఠ్య పుస్తకాలు, దుస్తులు, స్టేషనరీ లాంటివి అక్రమంగా అమ్ముతూ ఫీజుల దోపిడీని చేస్తున్నటువంటి పరిస్థితి ఉందని, ప్రభుత్వం ఇచ్చిన ఖచ్చితమైన ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని లెక్క చేయకుండా ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా వ్యాపారం చేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. విద్యా సంవత్సరం ప్రారంభం రోజే విద్యార్థులందరికీ సరిపడా పుస్తకాలు, ఏకరూప దుస్తులు విద్యార్థులందరికీ అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్, నాయకులు గద్దల సిద్ధార్థ, రోషన్, సృజన్ తదితరులున్నారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తుల పంపిణీ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త.**

ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికొన్నత, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేశారు. మండలంలోని 30 ప్రాథమిక పాఠశాలలు, 4 ప్రాథమికొన్నత పాఠశాలలు, 11 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలున్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమం ఈ నెల 6వ తేదీ నుంచి 19వ తేదీ వరకు 12 రోజుల పాటు నిర్వహించనున్నారు.

ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో దాచారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఎంపిటిసి తిరుపతి, ఉపాధ్యాయులు టి.నరేందర్ రెడ్డిలతోపాటు ఉపాధ్యాయ సిబ్బంది, రేపాక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎ.రేవతి దేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మీసాల లీల, ఉపాధ్యాయ సిబ్బంది ఎస్.వీరారెడ్డి, రామేశ్వర్ రెడ్డి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రిజర్వేషన్లు తగ్గిస్తే సహించేదిలేదు

*కురవి,జూన్12,ప్రభాతవార్త*

జనాభా ప్రతిపాదికన ప్రభుత్వ జివో 33ద్వారా గిరిజనులకు ఇచ్చిన 10శాతం రిజర్వేషన్ ఉండాల్సిందేనని దానిని తగ్గించే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు భీమానాయక్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనులకు రిజర్వేషన్‌శాతాన్ని తగ్గించే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. జీవో నెంబర్ 3 అమలు చేసేదాకా పోరాటం ఆపేది లేదన్నారు. హైకోర్టులో గిరిజన వ్యతిరేకులు వేసిన పిటిషన్‌కు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, తండాలను రెవిన్యూ గ్రామపంచాయతీలుగా గుర్తించి అభివృద్ధికి 100కోట్ల నిధులు కేటాయించాలన్నారు. గిరిజన, దళితులపై అగ్రవర్ణాల



దాడులు ఆగాలంటే ఎస్సి,ఎస్టి కేసులు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అనంతరం సంఘం మండల నూతన అధ్యక్షునిగా బానోత్ శ్రీనునాయక్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పాపావత్ గోపినాయక్, శ్రీనునాయక్, యశ్వంత్, వినోద్, రాజేష్ పాల్గొన్నారు.

# ప్రవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే

*దంతాలపల్లి, జూన్ 12, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాలయాలతో కూడిన నాణ్యమైన విద్యతో పనిచేయనున్నాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. అచార్య జయశంకర్ బడిబాట కార్య క్రమంలో బాగంగా మండలంలోని కుమ్మరికుంట్ల, దంతాలపల్లి, బీరిశెట్టిడూడెంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ...ప్రభుత్వం సరికొత్త విధానంను ప్రవేశపెట్టిందని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటే విద్యార్ధులు ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునని సూచించారు. ప్రవేట్ పాఠశాలల మోజులో పడి తల్లితండ్రులు వేలకు వేలఫీజులతో ఇబ్బందులు పడొద్దనే ప్రభుత్వం అనేక సంక్షేమాలను విద్యార్ధులకు ఉచిత బట్టలు,పాఠ్యపుస్తకాలు,మధ్యాహ్న భోజనం వంటివి తీసు



కొచ్చిందన్నారు. ఉపాధ్యాయులు ఈ విషయాలను తల్లితండ్రులకు వివరిస్తు నూతన అడ్మిషన్లు తీసుకుంటూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# తూర్పు జర్నలిస్టులకు కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు పంపిణీ చేయండి

## మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందజేసి వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు

*పోచమ్మ మైదాన్, జూన్ 12, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల కోసం గత ప్రభుత్వం 200 డబుల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించింది. వరంగల్ తూర్పు జర్నలిస్టుల కోసం నిర్మించిన ఆ ఇండ్ల నిర్మాణం పూర్తి అయిన తర్వాత ఎన్నికల కోడ్ రావడంతో జర్నలిస్టులకు ఇండ్లు ఇవ్వలేకపోయింది. ఆ డబుల్ బెడ్ రూం ఇండ్లను సాధ్యమైనంత త్వరంగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయిన కొండా సురేఖ ప్రత్యేక చొరవ తీసుకుని పంపిణీ చేయాల్సిందిగా వరంగల్ తూర్పు జర్నలిస్టులు మంత్రి వినతి పత్రం అందజేశారు. మంత్రి కొండా సురేఖ ఇందుకు సానుకూలంగా స్పందించారు. ఈ విషయంపై నిర్ణయం తీసుకుంటామని సంబంధిత అధికారులతో మాట్లాడి వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు వచ్చేలా కృషి



చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు బండి రవి, కమటం వేణుగోపాల్, అజయ్, అమీర్, చిన్నబాబు, వంశీ, అనిల్, ప్రభాకర్, గంగరాజు, నితీష్, నాగరాజు, శ్యాం, అక్రమ్ తదితరులు ఉన్నారు.

# మూడు గంటలు తాడిచెట్టుపై గీతాకార్మికుడి నరకయాతన

*నడికూడ,ప్రభాతవార్త:*

హన్మకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో మార్క చక్రపాణి గౌడ్ వయసు 55 అనే గీతా కార్మికుడు తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా కొద్దిదూరం దిగగానే మోకు అదుపు తప్పి జారడంతో తలకిందులుగా వేలాడుతూ తాడిచెట్టుపైన మూడు గంటలు నరకయాతన పడ్డాడు. గీతా కార్మికులు,ఫైర్ సిబ్బంది,గ్రామస్తులు మూడు గంటలు రిస్కు తీసుకొని గీతాకార్మికుడు చక్రపాణి గౌడ్ ప్రాణాలు కాపాడారు. వివరాల్లోకెళితే గ్రామస్తుల వివరాల ప్రకారం రోజూవారి పనుల్లో భాగంగా చక్రపాణి గౌడ్ మంగళవారం రాత్రి సమయంలో (అందాదా 9 గంటల సమయంలో)30 ఫీట్ల కంటే ఎత్తు ఉన్న తాడిచెట్టు ఎక్కి దిగుతుండగా కొద్ది దూరం దిగగానే మోకు జారి తాడి చెట్టుపైనే తలకిందులుగా వేలాడుతూ ఉన్నాడు. స్తానికంగా ఉన్న గీతాకార్మికులు వెంటనే గ్రామ ఎంపిటిసి భర్త పర్నెం మల్లారెడ్డికి గౌడ సంఘం అద్యక్షుడి ద్వారా సమా చారం అందజేయగా అతను వెంటనే పరకాల పోలీస్టేషన్‌కు విషయం తెలియజేశారు. వారు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వండంతో వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా







స్థలానికి చేరుకున్నారు. ఫైర్ వేహికిల్‌కు ఉన్నటువంటి ఫైర్ టెండర్‌ను తాడిచెట్టుపై వరకు లేపి అతనిని కాపాడే ప్రయత్నం చేసి గీతాకార్మికులు,గ్రామస్తులు,ఫైర్ సిబ్బంది కలిసి దాదాపు అర్ధరాత్రి ఒంటి గంట వరకు రిస్కు తీసుకొని అతనిని చెట్టుపై నుండి కిందకు దింపారు. వెంటనే చక్రపాణి గౌడ్‌ను అంబులెన్స్‌లో పరకాల సివిల్ హస్పటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆరోగ్య పరిస్తితి బాగానే ఉన్నట్టుగా తెలుస్తుంది. సమాచారం అందిన వెంటనే స్పందించి గీతాకార్మికుడు చక్రపాణి గౌడ్ ప్రాణాలు కాపాడిన ఫైర్ సిబ్బందికి, తోటి గీతాకార్మికులకు, సహకరించిన గ్రామస్తులకు గౌడ సంఘం అద్యక్షుడు మార్క తిరుపతిగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఫైర్ సిబ్బందికి, పోలీసులకు కృతజ్ఞతలు-గ్రామ ఎంపిటిసి భర్త, కాంగ్రేస్ సీనియర్ నాయకుడు పర్నెం శ్రీలత మల్లారెడ్డిసమాచారం అందజేసిన వెంటనే స్పందించి ఘటనా స్థలానికి వచ్చి గీతాకార్మికుడి ప్రాణాలు కాపాడిన ఫైర్ సబ్బందికి, పరకాల పోలీసులకు, సహకరించిన గ్రామస్తులందరికి ఎంపిటిసి భర్త పర్నెం మల్లారెడ్డి ప్రత్యేక కృతజతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలను తప్పక నెరవేరుస్తాం

## -ఎమ్మెల్యే కోరం కనకయ్య

*బయ్యారం,జూన్12,ప్రభాతవార్త*



కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలన్ని తప్పక నెరవేరుస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కళ్యాణలక్ష్మికి ధరఖాస్తు చేసుకున్న వారికి రూ.ఒక లక్షా 116 రూపాయలు అందజేయడం జరిగిందన్నారు. మండలంలో మొత్తం 41మంది లబ్ధి దారుల్లో 34మంది బిసిలకు, 02మైనార్టీలకు, 2ఎస్సిలకు, 2ఈబిసిలకు, చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి చేపూరి మౌనిక, సొసైటి చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంపిటిసి తిరుమల శైలజ, తహశీల్దారు పాల్గొన్నారు.

# కల్వల మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

*కేసముద్రం రూరల్,ప్రభాతవార్త*

మండలం లోని కల్వల మోడల్ స్కూల్, కాలేజిలో 2024-25 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపల్ ఎం.శాంతికిరణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్లో 6,7,8,9,10 తరగతులతో పాటు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఎం.పిసి, బైపిసి, సిఈసి తదితర గ్రూపుల్లో ఆఫ్‌లైన్‌లో అడ్మిషన్లకై అర్హత కలిగిన ధృవపత్రాలతో అడ్మిషన్ పొందాలని సూచించారు. అడ్మిషన్ పొందిన బాలికలకు ప్రత్యేకంగా వసతిగృహం సౌకర్యం ఉందని అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీడ్రా ద్వారా 20మంది విద్యార్థుల ఎంపిక

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



బెస్ట్ అవైలబుల్ స్కీం లక్కీ డ్రా పద్ధతిన 20మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో బెస్ట్ అవైలబుల్ స్కీం కింద జిల్లా గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపికకు జిల్లాలోని 84మంది విద్యార్థిని విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. వీరిలో 20మంది విద్యార్థిని విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కీం కింద జిల్లాలోని మూడు ప్రైవేటు పాఠశాలల్లో సీట్లు కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. 3వ తరగతిలో 10మంది విద్యార్థులు, 5వ తరగతిలో ఐదుగురు, 8వ తరగతిలో ఐదుగురిని మొత్తం 20మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని, జిల్లాలోని కడవెండి, స్టేషన్‌ఘన్‌పూర్, రఘునాథపల్లిలోని మూడు ప్రైవేటు పాఠశాలల్లో సీట్లు భర్తీ చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిని ప్రేమకళ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బట్టలు పంపిణి చేసిన మున్సిపల్ చైర్మన్

*నర్సంపేట, ప్రభాతవార్త*

స్థానిక మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ బుదవారం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బట్టలు పంపిణి చేశారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు యూనిఫామ్‌లు పంపిణి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని హనుమాన్ దేవల్ మాడల్ ఇంగ్లీష్‌మీడియం, ప్రైమరి స్కూల్‌లో పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మోతె కళావతి, స్పెషల్ ఆఫీసర్ సారయ్య, ఎంఈవో తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*




సీజనల్ వ్యాధుల పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాల యపు సమావేశ మందిరంలో వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ ఆసుపత్రులలో కొనసాగుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, వైద్య సిబ్బంది వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మారుమూల మండలాలైన పలిమెల, మహాముత్తారం, కాటారం మండలాల్లో ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాల్సిందిగా ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల పై ప్రజలకు అవగాహన కల్పించాలిని, వ్యాధులు వ్యాపించకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి విష జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. మాతా శిశు మరణాలు, చిన్నపిల్లల్లో వచ్చే రక్తహీనత సమస్యలు, టీబి,అంటు వ్యాధుల నిర్మూలన కార్యక్రమాలు జరిగే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆయూష్మాన్ ఆరోగ్యం, జాతీయ ప్రమాణాల ఆరోగ్య నివేదిక గురించి సమీక్షించారు. అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలోల సరియైన సదుపాయాలు లేని వాటికి నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి మొగుళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబటిపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నానని తెలియ జేశారు. అలాగే ఎక్కడైతే జాతీయ ప్రమాణాల నివేదికకు ఎంపిక కాబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సదుపాయాల కల్పనకు కొరకు నిధులు మంజూరు చేస్తామన్నారు. రాబోయే మూడు నెలల వర్షాకాలం సీజన్లో వైద్యాధికారులకు వాహన అలవెన్స్ ఇస్తామని, అలాగే వర్షాకాలంలో అన్ని గ్రామాలలో క్షేత్ర పరిశీలన కొరకు ఏఎన్ఎం లక మరియు అంగన్వాడి సూపర్వైజర్స్ కు మెడికల్ ఆఫీసర్లకు ద్విచక్ర వాహనాలు ఇస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. మాతా శిశు సంరక్షణలో భాగంగా లింగ నిష్పత్తి తేడా ఉన్నందున మెడికల్ ఆఫీసర్లు అందరినీ వాటిపై సమీక్ష చేయాల్సిందిగా ఆదేశించారు. వర్షాకాలంలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీకాలు, అత్యవసరమందులు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజుడేవిడ్, చిట్యాల సూపరింటెండెంట్, డాక్టర్ తిరుపతి, ప్రోగ్రాం అధికారులు, మల్టి పర్పస్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

*ప్రభాతవార్త ప్రతినిధి-జయశంకర్ భూపాలపల్లి*



చలివాగుపై వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా టేకుమట్ల మండలంలోని టేకుమట్ల-రాఘవరెడ్డి పేట మధ్య చలివాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం జులై నెలలో వచ్చిన వర్షాల వరద ఉధృతికి టేకుమట్ల, రాఘవరెడ్డి పేట గ్రామాల మధ్య చలివాగుపై ఉన్న వంతెన కోట్టుకు పోగా నూతనంగా వంతెన నిర్మాణానికి ప్రభుత్వం 4.70 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. రవాణాకు ప్రజలకు ఇబ్బంది రాకుండా వానాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని టేకుమట్ల మండలంలోని వాగు అవతలి గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. వంతెన నిర్మాణంలో నాణ్యత పాటించాలని ఎప్పటికప్పుడు నిర్మాణ పనులను తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. చలివాగులో ఉన్న ఇసుకను ప్రభుత్వ అభివృద్ధి పనులకు మరియు ప్రయివేటు పనులకు ఇసుకను విక్రయించేందుకు ఆర్ అండ్ బి అధికారులకు పూర్తి ఆదేశాలు ఇస్తామని ఇందుకనుగుణంగా ఇసుక రీచ్ ను నెలకొల్పేందుకు ప్రయివేటు భూమిని అద్దెకు తీసుకుని చలి వాగు లోని 200 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి డిఈ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

### -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*పరకాల, జూన్ 12, ప్రభాతవార్త*



ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దామని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని బుధవారం పరకాల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హన్మకొండ జిల్లా సంయుక్త కలెక్టర్ రాధికాగుప్తాతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో 9.5 పైగా గ్రేడ్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులను అభినందించి బహు మతులు అందించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, దుస్తూలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన రోజున విద్యార్థులకు పుస్తకాలు, దుస్తువులు, పంపిణి చేయడం సంతోషకరమని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌళిక మౌళిక వసత కల్పించడంతో ఆధునిక బోధన పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. ప్రైవేటు పాఠశాలల కంటే మెరుగైన సదుపాయాలు ఉన్నాయని అను భవజ్ఞులైన ఉపాధ్యాయులతో భోదన చేయిస్తున్నారని, దీనికి తోడు రుచి కరమైన మధ్యాహ్న భోజనం, అల్పాహారం, ఉచిత దుస్తులు, పుస్తకాలు, నోట్ బుక్కులు అందించడం జరుగుతుందని వివరించారు. ప్రతీ నెల తల్లి దండ్రుల సమావేశాన్ని నిర్వహించి వారి పిల్లల ప్రగతి గురించి వివరించడం జరుగుతుందన్నారు.ఇన్ని సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తమ పిల్లల నుంచి ప్రయోజకాలుగా తీర్చిదిద్దుకోవాలన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో బట్టి విధానంలో మాత్రమే విద్యను అందిస్తారని అన్నారు. తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తించాలని ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవాలని, ఆ బాధ్యత విద్యార్థుల తల్లి దండ్రుల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, ఎంపిపి తక్కల్లపల్లి స్వర్ణలత, మాజీ శాసన సభ్యుడు మొలుగూరి బిక్షపతి, ఎంపిడివో పెద్ది అంజనేయులు తహసీల్దార్ ఏ.వీ భాస్కర్, మున్సిపల్ కమీషనర్ కే.నరసింహ, మండల విద్యాశాఖ అధికారి రమాదేవి, స్థానిక కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో మెలకువలు పాటిస్తే దిగుబడులు

*నర్సింహులపేట, ప్రభాతవార్త*

రైతులు వ్యవసాయంలో ఆదునిక మెలకువలు పాటిస్తే దిగుబడులు సాధించవచ్చునని ఎంఏఓ రామకృష్ణ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ఇటీవల కాలంలో వరిసాగు చాల ఖర్చుతో కూడి ఉన్నందున ఖర్చుతక్కువ దిగువబడి అధికంగా వస్తున్న వెదజల్లే పద్ధతి,డ్రం సీడర్ వంటి పద్ధతులపై రైతులకు అవగాహణ కల్గించారు.దీని వలన కూలీలలతోపాటు ఆర్థిక బారం తగ్గుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిఆర్ఏ ప్రతినిధి చైతన్య,ఏఈఓ కరిష్మా తదితరులు పాల్గొన్నారు.




## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు లక్ష్యాలను వందశాతం సాధించాలి

### -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగాము :*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆధ్వర్యంలో డీఐపీసీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కమిటీ) / టీజీ-ఐపాస్ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం టీజీ-ఐపాస్ కింద 37దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 28వాటికి ఆమోదం లభించినట్లు తెలిపారు. ఈక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు చెందినవి 8దరఖాస్తులు రాగా, ఏడింటికి ఆమోదం లభించిందని, టీజీఐపీసీ కింద మూడింటిలో ఒకదానికి, ఎలక్ట్రికల్ ఇన్స్పెక్టరేట్ కింద ఒకదానికి, టీఎస్ఎన్‌పీడీసీఎల్ కింద 19దరఖాస్తులు రాగా, 14వాటికి ఆమోదం లభించిందని, కర్మాగారాల కింద ఐదు దర ఖాస్తులకు గాను నాలుగింటికి కూడా కింద ఒక దానికి గాను ఆమోదం లభించి నట్లు వివరించారు. టీ-ప్రైడ్ 2014(ఎస్‌సీపీ) కింద 16వాటికి పెట్టు బడి రాయితీ మంజూరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎం ఇండస్ట్రీస్ మేనేజర్ రమేష్, ఎల్డీఎం శ్రీధర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## స్కూల్ యూనిఫాంల పంపిణీ ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

*ములుగు, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా బండారుపల్లి మోడల్ స్కూల్ నూతన విద్యా సంవత్సరం 2024, 2025 కు ప్రారంభంలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ ఏర్పాట్లు కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. మోడల్ స్కూల్‌లో జరిగే దస్తుల పంపిణీ కార్యాక్రమం గురువారం జరుగనుండగా పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) బండారుపల్లి మోడల్ స్కూల్‌కు ముఖ్య అతిథిగా హాజరై దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయనుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శోభరాణి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై కళాజాత

*ఇనుగుర్తి, ప్రభాతవార్త*



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలలో బాగంగా ప్రస్తుతం కొనసా గుతున్నటు వంటి బడిబాట కార్య క్రమం, పరిసరాల పరిశుభ్రతపై మండల కేంద్రంలోని పెద్ద భస్టాండ్ ఆవ రణలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక శాఖ సారధి కళాకారులు మేరుగు రవీందర్‌గౌడ్ కళాబృందం ఆటపాటల ద్వార ప్రజలకు అవగాహణ కలిగించారు.ఈ కార్యక్రమంలో గిద్దె రామనర్సయ్య, సత్య నారాయణ, దర్శనం యుగేందర్,ఐలేష్ కుమార్, డప్పు యుగేందర్, యాదగిరి, నరేష్, పరమేష్, కీర్తి,రాజ్యలక్ష్మి,రోజా తదితరులు పాల్గొన్నారు.

## మిషన్‌భగీరథ సర్వే పనులు, విత్తన, ఎరువుల దుకాణాలు పర్యవేక్షణ

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**లింగాలఘణపురం, జూన్ 12 ప్రభాతవార్త :**
జిల్లాలోని లింగాలఘణపురం మండలంలోని నెల్లుట్ల పరిధిలోగల ఎస్ఎస్ అగ్రిమాల్, పటేల్‌గూడెం గ్రామంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం-॥ లను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా విత్తనాలు, ఎరువుల విక్రయాలు, రైతుల కొనుగోలు వివరాల రిజిస్టర్లను తనిఖీచేసి అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అలాగే కల్తీ విత్తనాలు, ఎరువులను అమ్మరాదని, బ్లాక్‌లోనూ ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయాలు చేయరాదని సూచించారు. అదేవిధంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని తెలిపారు. అనంతరం స్థానిక పటేల్‌గూడెం గ్రామంలో మిషన్ భగీరథ యాప్‌కు సంబంధించిన ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వేను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి నల్లా కనెక్షన్ల వివరాలను యాప్‌లో అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే స్థానికంగా నివసిస్తున్న ఇంటి సభ్యులతో కలెక్టర్ మాట్లాడగా నీటి కొరత ఎంతమాత్రం లేదని, ఇళ్లకు సరిపడా నీరు అందుతోందని స్థానిక నివాస ప్రజలు కలెక్టర్‌కు వివరించారు. ఈ తనిఖీలో ఆయన వెంట డీఏవో వినోద్‌కుమార్, తహసీల్దార్ వినయలత, ఎంపీఓ మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.




# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ప్రభుత్వ మీ-సేవా కేంద్రం ఆకస్మిక తనిఖీ




**జనగామ టౌన్, జూన్ 12 ప్రభాతవార్త :**
జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు ఏరియా పరిధిలో గల ప్రభుత్వ మీ-సేవా కేంద్రాన్ని బుధవారం జిల్లా మేనేజర్ దుర్గారావు సందర్శించి తనిఖీ చేశారు. ఈసందర్భంగా మీ-సేవా కేంద్రంలో జరుగుతున్న పని విధానాన్ని పర్యవేక్షించి సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్‌ల జారీ తదితర వసూళ్లలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా రాష్ట్ర ప్రభుత్వం క్యూఆర్ కోడ్ పద్ధతి ద్వారా క్యాష్‌లెస్ ఆన్‌లైన్ లావాదేవీలను అందుబాటులోకి తీసుకొచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఈ పథకం అన్ని ప్రైవేటు, ప్రభుత్వ మీ-సేవా కేంద్రాల్లో అమలు చేయాలని భావిస్తోందని తెలిపారు. ఈ తనిఖీలో ఆయన వెంట సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలు పునః ప్రారంభం

**పాలకుర్తి, జూన్ 12 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రంలోని పాఠశాల విద్యార్థులకు జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, నోట్‌పుస్తకాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభరాణి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డీఆర్‌డీవో పీడీ, పాలకుర్తి మండల స్పెషల్ ఆఫీసర్ మొగులప్ప, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీవో రాములు హాజరు కాగా, ముఖ్య అతిథి మొగులప్ప మాట్లాడుతూ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫామ్స్, మధ్యాహ్న భోజనం, రాగిజావా వారానికి మూడుకోడిగుడ్లు, ఉదయం అల్పాహారం, డిజిటల్ విద్యాబోధన, స్కాలర్షిపన్స తదితర పథకాలను ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చదివించాలని, ప్రభుత్వ బడిలో చదివిన వారు ఎంతోమంది ఉన్నతస్థాయిలో ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏపీసీల ద్వారా 30పాఠశాలల్లో పాలకుర్తి మండలంలో వసతులు కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో సీఎంఓ నరసింహారావు, ఎంఎన్ఓ పోతుగంటి నర్సయ్య, ఏపీసీ చైర్మన్, గ్రామ ప్రత్యేక అధికారి జయంతి, గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రమేష్, నాగయ్య, నరసింహమూర్తి, ఉప్పలయ్య పాల్గొన్నారు.




## విద్యార్థులకు నోటబుక్స్, యూనిఫాం అందించిన ఎంపీటీసీ సిద్దుగౌడ్



**లింగాలఘణపురం, జూన్ 12 ప్రభాతవార్త :**
బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని నవాబుపేట హైస్కూల్‌లో స్థానిక ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్ పాల్గొని విద్యార్థులకు టెక్ట్స్ బుక్స్, నోట్‌బుక్స్, యూనిఫాం అందచేశారు. ఈసందర్భంగా సిద్దుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా బడిబాట కార్యక్రమం మొదలైందని, ఈనెల 19వరకు ఇది కొనసాగుతుందని, ఈ బడిబాటలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యపెంచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే వచ్చే విద్య ఆపై అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరిస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు మోజునుంచి తల్లిదండ్రుల్లో మార్పు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాలలను కొత్త హంగులతో తీర్చిదిద్దుతోందని, ఇంగ్లీష్, తెలుగు మీడియంలో విద్యాబోధనతోపాటు విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం అందిస్తుందని, ఈ విద్యాసంవత్సరంలో విద్యార్థులకు ఒకజత షూస్ ను కూడా ఉచితంగా అందిస్తుందన్నారు. ప్రైవేటు స్కూళ్లపై మోజు తగ్గించి ప్రభుత్వ పాఠశాలల పునఃవైభవానికి కృషి చేసేలా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సత్యనారాయణ, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సిద్ది లక్ష్మీ, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సర్కారు పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**రఘునాథపల్లి, జూన్ 12 ప్రభాతవార్త :**
ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని ఎంపీపీ మేకల వరలక్ష్మీ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కోమల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో బుధవారం బడిబాట కార్యక్రమం నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులను ఎంపిపి అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే అర్హత కలిగిన ఉపాధ్యాయురాలు విద్యాబోధన చేస్తారని దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను సూచించారు. ప్రైవేటు పాఠశాలల మాటలు నమ్మి మోసపోవద్దని, ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ

**తరిగొప్పుల, జూన్ 12 ప్రభాతవార్త :**
పాఠశాలలు పునః ప్రారంభం కావడంతో తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు సోలిపురం ప్రభుత్వ పాఠశాలలో జడ్పీటీసీ పద్మజా వెంకట్‌రెడ్డి, ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు బుధవారం అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్‌చందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## వసతిగృహాల నూతన సంచాలకులుగా డాక్టర్ రాజ్‌కుమార్

**ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 12 ప్రభాతవార్త :**
కేయూ వసతి గృహాల నూతన సంచాలకులుగా గణితశాస్త్ర విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ ఎల్.పీ.రాజ్‌కుమార్‌ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ రాజ్‌కుమార్ ప్రస్తుత సంచాలకులు ఆచార్య గాదె సమ్మయ్య నుంచి బాధ్యతలు స్వీకరించారు.

డాక్టర్ రాజ్‌కుమార్ 2007వ సంవత్సరంలో గణితశాస్త్ర విభాగంలో సహాయ ఆచార్యులుగా ప్రవేశించారు. 2015వ సంవత్సరంలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్‌కు అసోసియేట్ ఫెలోగా ఎంపికయ్యారు. ఈయన పర్యవేక్షణలో ఒకరు డాక్టరేట్ పొందారు. 8పుస్తకాలకు సంపాదకీయం చేశారు. 20కి పైగా పరిశోధన పత్రాలను పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో సబ్మిట్ చేశారు. 2015లో గణితశాస్త్ర విభాగంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు ఆర్గనైజింగ్ సెక్రటరీగా పనిచేశారు. 2011 నుంచి 2013వరకు విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ (కో ఎడ్యుకేషన్)కు ప్రిన్సిపాల్‌గా, 2013 నుంచి 2017వరకు నోడల్ ఆఫీసర్‌గా, 2017నుంచి 2019వరకు అదనపు పరీక్షల నియంత్రణ అధికారిగా, గణిత శాస్త్ర విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా, విభాగ అధిపతిగా, 2021 విశ్వవిద్యాలయ ప్లేగారిజం సెల్ సంచాలకులుగా పనిచేశారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్‌గా కూడా పనిచేశారు. విశ్వవిద్యాలయ వసతి గృహ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రాజ్‌కుమార్‌ను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది,



పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# విజ్డమ్ హైస్కూల్‌లో ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం

*నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలోని కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్ మరియు విజ్డమ్ హైస్కూల్‌లలో స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ బా కార్మిక వ్యతిరేక దినం జూన్ 12 సందర్భంగా ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కేఎస్ఆర్ కాన్సెప్ట్ స్కూల్‌లో బాల కార్మిక వ్యతిరేక ర్యాలీని స్కూల్ ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి జండా ఊపి ప్రారంభించారు.ర్యాలీలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం,బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి,పెద్దలు పనిలో పిల్లలు బడిలో,పని భారం పెద్దలకు చదువుల హారం



పిల్లలకు అని నినాదాలు ఇచ్చారు.అనంతరం విజ్డమ్ పాఠశాలలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్ బాలబాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ కాన్సుప్ట్ స్కూల్ చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి, కరెస్పాండెంట్ స్వాతి, ప్రిన్సిపాల్ జీవన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది మరియు విజ్డమ్ పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ జావేద్, అకడామిక్ ఇంచార్జి నజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు కేఎస్ఆర్ సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సోషల్ వర్కర్ మొగిలిచర్ల రాము సేవక్ తదితరులు పాల్గొన్నారు.




నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,

## కా.రాధమ్మకు విప్లవ జోహర్లు, ఆమె త్యాగం మరువలేనిది

**-సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ**

*నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త*



గోదావరిలోయ ప్రతిఘటన ఉద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి జీవత సహచరి రాధక్క(86) అనారోగ్యంతో హైదరాబాద్‌లో మరణించారు.సమారు 60 సంవత్సరాలుగా విప్లవ ఉద్యమాలలో ఎన్నో కీలకమైన బాధ్యతలను ఆమె నిర్వహించారు.గోదావరిలో ప్రతిఘటన పోరాట ప్రాంతంలో ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్వహించారు.బుధవారం స్థానిక నర్సంపేటలోని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో రాధ అక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐఎంఎల్ ఎన్‌డి డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ రాధ అక్క జీవితాంతం ప్రజల పక్షాన ముఖ్యంగా దోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడారని భారత దేశంలో మితవాద రివిజనిస్ట్ విధానాలతో ప్రజలను మోసం చేస్తూ పాలకవర్గ పార్టీలకు తోకలుగా మారిన రివిజనిష్ట పార్టీల బండారాన్ని బట్టబయలు చేశారు.దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దోపిడికి పీడనకు వ్యతిరేకంగా వ్యవసాయక విప్లమే వారిదిగా నూతన ప్రజాస్వామ్య విప్లవాన్ని సాధించడమే లక్ష్యంగా భావించి ప్రతిఘటన పోరాటమే ప్రాథమిక రూపంగా సిద్ధాంతకరించిన పుల్లారెడ్డి అనుచరరాలిగా ఆమె పని చేశారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎం డివిజన్ కార్యదర్శి జక్కుల తిరుపతి, భోగి సారంగపాణి, సిడిఎస్‌యు డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్, పిఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, పివైఎల్ నాయకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతి పట్ల సంతాపం

*చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త*

మండలంలోని లింగపురం గ్రామంలో కార్యకర్త మృతి పట్ల సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ సంఘం బాధ్యులు విచారం వ్యక్తం చేశారు.గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త అల్లం నారాయణ బుధవారం ఉదయం ఆకస్మాత్తుగా మరణించారు.విషయం తెలుసుకున్న డివిజన్ బాధ్యులు గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన మరణం ఈ ప్రాంత రైతాంగ ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామని ఈ సందర్భంగా డివిజన్ కమిటీ సహాయ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు.అలాగే తాము కుటుంబానికి అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో ఐఎఫ్‌టియు డివిజన్ నాయకులు జవహర్ లాల్, రాజేందర్, పివైయల్ మనోహర చారీ, రైతు కూటీ సంఘం నాయకులు దారా లింగన్న, కుసుమ మల్లేషం, రవి, పైడి తదితరులు అల్లం నారాయణను పూలమాలతో అలంకరించి విప్లవ జోహార్లతో నివాళులు అర్పించారు.



## విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

*నెక్కొండ, జూన్ 12, ప్రభాతవార్త*



నెక్కొండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను బుధవారం పంపిణీ చేయడం జరిగింది.బడి బాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలల పున:ప్రారంభమును పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక పాఠశాల నెక్కొండ నందు మండల అధికారులు విద్యార్థులకు పువ్వులతో స్వాగతం పలికారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి జాటోతు రమేష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బడి బాట కార్యక్రమం ఏర్పాటు చేసి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా పిల్లల తల్లిదండ్రులు సమాజం కృషి చేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ప్రతిరోజు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాగి జావా సమకూర్చబడుతుందని మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మంచి నాణ్యమైన విద్య అందించబడుతున్నదని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్, ఎంఈఓ రత్నమాల, ఎంఎన్ఓ రవికుమార్, పాఠశాల చైర్మన్ లావణ్య, ఉపాధ్యాయులు ఐలయ్య, భారతి, గంగాధర్, సీఆర్పీలు, ఐకెపి సిబ్బంది, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం కమీషనర్లను వెంటనే నియమించాలి

*నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకమై నటువంటి పాలనను అందించాలని సమాచార హక్కుచట్టం 2005ను అనుసరించి ప్రధాన కమీషనర్, కమీషనర్లను వెంటనే నియమించాలని నల్లబెల్లి మండల కేంద్రంలో సబ్ పోస్టు ఆఫీస్ రిజిస్టర్ పోస్టు ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రికి విజ్ఞాపన పత్రాన్ని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు భవన్లో వేల కేసులు పెండింగ్లో ఉన్నాయని ప్రభుత్వం అందించే పాలనను ప్రజలందరికి తెలియపరుచుటకు పార్లమెంట్‌లో 2005లో చట్టాన్ని చేయడం జరిగిందని, సమాచార హక్కు చట్టాన్ని పకడ్బందీగా పాదర్శకమైనటువంటి అందించుటకు సమాచార ప్రధాన కమీషనర్ కమీషనర్లను త్వరితగతిన నియమించి ప్రజలందరికీ సమాచారాన్ని పౌరులకు అందించుటకు దోహదపడాలని సమస్యను సానుకూల దృక్పథంతో పరిగణలోకి తీసుకొని సమస్యను పరిష్కరించాలని హృదయపూర్వకంగా ముఖ్యమంత్రిని వేడుకుంటున్నారు. తెలంగాణ ఉద్యమకారుడు మామిండ్ల పెద్ద ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

*నల్లబెల్లి జూన్ 12, ప్రభాతవార్త*

నల్లబెల్లి మండల కేంద్రం లోని శ్రీరాజరాజేశ్వ రస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి బుదవారం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, హోమం, స్వామివారి కళ్యాణం మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ పూజారి శ్రీనివాస్‌శర్మ, సీతారామశాస్త్రీతో ఇరువురి పూజారుల సమక్షంలో వేదమంత్రాలతో శివకళ్యాణము నిర్వహించిన ఆలయ ధర్మకర్త తాటిపెల్లి రవీందర్ దంపతులు, గందె శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు తెలిపెల్లి వంశస్థులు రవీందర్ దంపతులు, సుదర్శన్ దంపతులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళా సోదరీమణులు, భక్తులు పాల్గొన్నారు.

## గుండ్లపహాడ్ ఎంపియుపిఎస్‌లో అక్షరభ్యాసం

*నల్లబెల్లి, జూన్ 12, ప్రభాతవార్త*



ప్రొ.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బుదవారం ఎంపియూపిఎస్ గుండ్లపహాడ్ పాఠశాలలో కన్నుల పండుగగా అక్షరభ్యాస కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.రాయబోస్, ముఖ్య అతిథులుగా విచ్చేసిన అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఎం.రమా రమేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులక పుస్తకాలు, నోట్‌పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణి చేశారు. విద్యార్థుల నృత్యాలు అందరిని అలరించాయి. విద్యార్థులందరు చదువుకొని ఉన్నత స్థానాలకు వెళ్లి సర్వతోముఖాభివృదికి అవసరమైన నాణ్యతతో కూడిన విద్య అందిస్తామని అందుకే ప్రభుత్వ పాఠశాలను రక్షించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్స్ కే. విజయ, కే. హేమలత, ఉపాధ్యాయులు ఎం.మనోహర్‌స్వామి, ఎల్. ఈశ్వర్, ఎన్.రమేష్, ఎస్. రజిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

*చెన్నారావుపేట, జూన్ 12, ప్రభాతవార్త*

మండలంలోని కోనాపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు దాత మైక్ సెట్‌ను అందించారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన తొలి రోజే పాఠశాల అభివృద్ధిని కాంక్షిస్తూ గ్రామానికి చెందిన దాత కళ్లెపు రమేష్ గౌడు స్వతగా కొనుగోలు చేసిన మైక్ సెట్‌ను పాఠశాలకు ఉచితంగా అందించారు.ఇందుకు పాఠశాల ఉపాధ్యాయులు రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఇలానే పేద విద్యార్థులకు అండగా నిలిచి పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు స్వచ్ఛంధంగా ముందుకు రావాలని పలువురు పేర్కొన్నారు. హెచ్ఎం రవీందర్, ఎడ్ల నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త



ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలి గుర్తింపు లేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బుధవారం నర్సంపేట ఆర్డీఓకి ఏఐఎఫ్‌డీఎస్(అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమైక్య) ఆధ్వర్యంలో పలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు జిల్లా కార్యదర్శి జన్ను రమేష్, నర్సంపేట డివిజన్ కార్యదర్శి మార్త నాగరాజు, యువజన సంఘం డివిజన్ నాయకులు కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ ఫీజులు నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ యూనిఫామ్స్, పుస్తకాలు పాఠశాలలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు దీనిపై నిఘా పెట్టాలన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పాలన్నారు. సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా మారిందని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు నెలకొల్పినప్పుడే అందరికి విద్య అందుతుందన్నారు. ప్రైవేట్ స్కూలు బస్సులపై నిఘా ఉంచాలని పర్మిట్ లేని కాలం చెల్లిన వాహనాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు ఫిట్నెస్ సరిగా ఉండేలా చూడాలన్నారు. అలాగే విద్యా హక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు కొత్తకొండ అంజిత్, వంశీ, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు, జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

దుగ్గొండి, జూన్ 12, ప్రభాతవార్త

తెలంగాణ ఉద్యమకారులకు జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మండల సభలో ఏకగ్రీవంగా తీర్మాణం ఎంపిటిసి పిండి కుమారస్వామి ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది. మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అధ్యక్షతన జరిగింది. వెంకటాపురం, చాపలబండ గ్రామంలో నిరంతర విద్యుత్ అందించి విద్యుత్ సరఫరా లోపాన్ని సరిదిద్దాలని అధికారులను ప్రశ్నించారు. 90 శాతం సబ్సిడీతో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు అందుబాటులో సబ్సిడీ అందిస్తామని రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పరిధిలోని 34 రేషన్ షాపులు రేషన్ బియ్యాన్ని అర్హులైన లబ్ధిదారులందరికి సక్రమంగా పంపిణి చేసేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్ రవిచంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో డాక్టర్ అరుందతి, ఎంపిటిసిలు కొంగర అరుణ రవి, చింత లావణ్య యుగేందర్, మాముునూరి సుమన్, మమత మోహన్, బండి జగన్నాథం, మాలోతు చంద్రునాయక్, మోర్తాల రాజు, సొసైటి చైర్మన్లు సుకినె రాజేశ్వర్‌రావు, ఊరటి మైపాల్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంఇవో చదువుల సత్యనారాయణ, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఏఈ మౌనిక, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ బాలాజీ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయప్రియ, హార్టికల్చర్ అధికారి జ్యోతి, ఎంపివో శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కమ్మపల్లి గ్రామంలో ఘనంగా పెద్దమ్మ బోనాలు

-స్వాగతం పలికిన మెపా

నర్సంపేట, జూన్ 12, ప్రభాతవార్త



నర్సంపేట డివిజన్ మండలం పరిధిలోని కమ్మపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవంగా భావించే కుల దైవం పెద్దమ్మ తల్లి బోనాల జాతర బుధవారం ఘనంగా జరిగాయి. ఈ బోనాలకు మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెసనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ మరియు నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల మధులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ఇలాంటి జాతర కార్యక్రమాల్లో మహిళలు బోనాలతో రావడం, పెద్దమ్మకు బోనం సమర్పించి హారతి ఇవ్వడం ఇలా అందరూ పాల్గొనడం వలన ఐక్యత అభివృద్ధి పెంపొందుతుందని కష్ట సుఖాలు పాలు పంచుకోవచ్చని అన్నారు. అనంతరం జిల్లా ప్రదాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ముదిరాజ్ ఐక్యతతో ఉండి మన హక్కులు సాధించుకోవాలని అన్నారు. డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ మాట్లాడుతూ రాన్ను రోజుల్లో ముదిరాజ్‌లు ఆర్థికంగా ఎదగడం కోసం పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మత్స్య అధ్యక్షులు పెండ్యాల భిక్షపతి ముదిరాజ్, గ్రామ కుల పెద్ద మనిషి పెండ్యాల భిక్షపతి ముదిరాజ్, సొసైటీ కార్యదర్శి పెండ్యాల రవిలతో పాటు కుల పెద్దలు గడ్డం నరేందర్, గడ్డం సాంబయ్య, పెండ్యాల మునిందర్, అల్లె చంద్రయ్య, అల్లే పైడి, పెండ్యాల మల్లేశం, అల్లె కొమురయ్య, జంగిలి ముత్తయ్యలతో పాటు ముదిరాజ్ మహిళలు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలకు ముప్పు రావద్దు

-అధికారులకు ఎమ్మెల్యే హుకుం

పరకాల, జూన్ 12, ప్రభాతవార్త

పరకాల మున్సిపాలిటీ పరిధిలోని ముంపు ప్రాంతల ప్రజలకు ఎలాంటి ముంపు రాకుండా సత్వర చర్యలు చేపట్టాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన పట్టణంలోని దామెర చెరువు మత్తడి నాలా నుంచి శ్రీనివాస్ కాలనీ, మమత నగర్ మాదారం, బంధం రోడ్డు వరకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ అధికారులను, ప్రజాప్రతినిదులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్య వైఖరి వల్లే పరకాల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారని ముందుచూపు లేకుండా సంపాదనే ధ్యేయంగా పనులు చేపట్టడం వల్ల చినుకు పడితే కాలనీలు నీట మునిగిపోయి ప్రజలు ఇబ్బందులకు గురైనారని వచ్చే వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బందులకు గురికాఉండా అధికారులను అప్రమత్తం చేసేందుకు తాను ముంపు ప్రాంతాలను సందర్శించినట్లు పేర్కొన్నారు. రానున్న వర్షాకాలం నేపథ్యంలో వదర ముంపు ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులకు గురి కాఉండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. దామెర చెరువు మత్తడి, శ్రీనివాసకాలనీ, కల్వర్ట్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన భముల వివరాలు తెలుపాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి విషయంలో చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని తెలిపారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా అవసరాలపై దృష్టి పెట్టడంతో పాటు నాలాలు, కల్వార్టల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు చిన్న సారయ్య, నాయకులు సోద రామకృష్ణ, కొయ్యడ శ్రీనివాస్, జాఫరిజ్వీ తదితరులు పాల్గొన్నారు.



# జయశంకర్ వార్త



జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

# కేటిపిపిలో 14న జరిగే టిఈఈ యూనియన్ కార్మికుల మహాసభను విజయవంతం చేయాలి

-కేటిపిపి రీజనల్ అధ్యక్షుడు ఊరగొండ సమ్మయ్య

గణపురం, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని చెల్పూరు లోని కాకతీయ థర్మల్ పవర్ ప్లాంట్ లో 14న జరిగే టిఈఈ యూనియన్ కార్మికుల మహాసభను విజయవంతం చేయాలని కేటిపిపి రీజినల్ అధ్యక్షుడు ఊరగొండ సమ్మయ్య తెలిపారు. ఈ సమావేశానికి టీఈఈ 1104 యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేమూరి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంగం సుధీర్, అడిషనల్ సెక్రటరీ వరప్రసాద్, అడ్వైజర్ జనార్ధన్ రెడ్డి, జెన్కొ అధ్యక్షులు కంటే రాజేంద్ర, ప్రధాన కార్యదర్శి కేశబోయిన కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దుర్గా అశోక్, జెన్కో ఉపాధ్యక్షులు వంగ కుమారస్వామి హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మహాసభలో కార్మికుల సమస్యలపై చర్చించి అధికారుల దృష్టికి తీసుకెళ్లే సందర్భంగా సమావేశాన్ని ఏర్పాటు చేశామనీ ఈ మహాసభకు కేటీపీలోని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్మికులు మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

# అక్రమార్కులపై చర్యలు తీసుకోండి

-తాసిల్దార్ కార్యాలయం ఎదుట బాధిత రైతుల డిమాండ్

చిట్యాల, జూన్ 12, ప్రభాతవార్త



మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు తమకు తెలియకుండా భూములను నమోదు చేసుకున్నారని బాధిత రైతులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేసి నిరసన వ్యక్తం చేశారు. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కొప్పుల శ్రీనివాస్, శంకర్, ఖమ్మంపాటి బతుకమ్మ, ముదారపు రమేష్ మరో 12 మంది రైతులు గ్రామ శివారులోని సర్వే నంబర్ లు 149/4, 150, 151, 148, 152/4/2లలోని 46 ఎకరాల భూమిని దశాబ్దాల కాలంగా సాగు చేసుకొని పొట్ట పోసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కనుక ప్రభాకర్‌రెడ్డి, కొండ్ర రవి, జొన్నల శంకర్, కనుక ప్రశాంత్ రెడ్డిలు అక్రమంగా తమ భూములను నమోదు చేసుకొని పట్టాలు పొందినట్లు తెలిపారు. అక్రమంగా తమ భూములను పట్టాలు చేసుకున్న నలుగురు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత రైతులు తాసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చి, కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి విద్య విధానం అవలంబించుకోవాలి

-డ్రెస్ మెటీరియల్ పంపిణీలో జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

ఎల్కతుర్తి మండలం దామేర గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, డ్రెస్ మెటీరియల్ అందించి ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ప్రభుత్వ పాఠశాలలను విద్య బోధన నేర్చుకోని తల్లిదండ్రుల గౌరవాన్ని దక్కించాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్‌తో పాటు ఎంపీపీ మేకల స్వప్న, గ్రామ స్పెషల్ ఆఫీసర్ రవి, పాఠశాల హెచ్‌ఎం సాల్మన్ రాజ్, ఎంఈఓ ఈసారిరవందర్, బావూపెట్ హెచ్‌ఎంతో పాటు ఎంపీటీసీ గొర్రె ఆదాం, ఎమ్మార్పీఎస్ నాయకులు సాతూరి వెంకన్న, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

మహబూబాబాద్
నెహ్రూసెంటర్,జూన్12,(ప్రభాతవార్త)

బడిఈడు, డ్రాపౌట్ అయిన పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జాతీయ బిసి సంక్షేమసంఘం కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ నాయకులు శంతన్ రామరాజు పిలుపునిచ్చారు. బుధవారం మున్సిపాలిటి పరిధిలోని శ్రీరాంనగర్ బిసి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు హాజరైన విద్యార్థులకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువు మన భవిష్యత్తుకు దిక్సూచిలాంటిదన్నారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ప్రతి సంవత్సరం డ్రాపౌట్ పిల్లలు ఉండడం సామాజిక రుగ్మత అని వ్యాఖ్యానించారు. ప్రతి పౌరుడు తమ ప్రాంతంలోని పిల్లలను గుర్తించి బడిబాట పట్టించడం కనీస బాధ్యత అన్నారు. గత పదేళ్లుగా ప్రభుత్వ విద్యావ్యవస్థను అంగడి సరుకుగా మార్చి ప్రభుత్వ పాఠశాలలను నీరుగార్చిన ఘనత గత పాలకులదేనని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో



ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అత్యధిక నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయ మన్నారు. తెలంగాణ ప్రభుత్వ పాఠశాలలో దేశానికే ఆదర్శంగా నిలువాలని ఆకాంక్షించారు. బిసి కాలనీలో మూడేళ్లగా మూసివున్న బడిని తెరిపించి ఎంతో మంది విద్యార్థులకు చదువు చెప్పించడం సంతృప్తినిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ అలీ, సిఆర్‌పి పెండెం స్వప్న, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసింది

**-ఉద్యమకారులను ఆదుకోవాలి**

**-వేం నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన నాయకులు**

మహబూబాబాద్,జూన్12,(ప్రభాతవార్త)



గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను తీవ్రంగా మోసం చేసిందని కాంగ్రెస్‌పార్టీ అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, టిపిసిసి ఎస్టి సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నకిలీ ఉద్యమకారులే ప్రయోజనం పొందారని అసలైన ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరుగలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నాటి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొన్న ఉద్యమకారులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు అందజేసి ఆర్థికంగా, మానసికంగా బలోపేతం చేయాలన్నారు. వారి కుటుంబానికి 250గజాల స్థలంలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి, పెన్షన్లు అందజేయాలన్నారు. వేంనరేందర్‌రెడ్డిని కలసిన వారిలో పుచ్చ బాలకృష్ణ, అంబేద్కర్ సంఘం నాయకులు కామ సంజీవరావు, కాంగ్రెస్ నాయకులు సుబ్బారావు, చారి తదితరులు ఉన్నారు.

## ఫోర్జరీ సంతకాలతో అవినీతికి పాల్పడిన సీఏపై చర్యలు తీసుకోవాలి

నల్లబెల్లి, జూన్ 12, (ప్రభాతవార్త)



ఫోర్జరీ సంతకాలు చేసి అవినీతికి పాల్పడినటువంటి సీఏను వెంటనే విధుల నుండి తొలగించాలని పీఓడబ్ల్యూ ప్రగతిశీల మహిళా సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పూలక్క, సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ పార్టీ డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం వారు మాట్లాడుతూ నల్లబెల్లి మండలం మూడుచెక్కలపల్లి గ్రామంలో రాణి రుద్రమదేవి మహిళా పొదుపు సంఘం అధ్యక్షురాలు మూల స్వప్న మరొక ముగ్గురు సభ్యులు అయిన కోమల, రోహిన, రజియాలు, సీఏ అయినా ప్యారీతో కుమ్మక్కై సంఘం యొక్క ఎలాంటి తీర్మానాలు లేకుండా రెండవ లీడర్ మరొక ఆరుగురు సభ్యుల సంతకాలను ఫోర్జర్ చేసి గత 8 నెలల క్రితం 4లక్షల రూపాయలను డ్రా చేయడం జరిగిందని, అంతేకాకుండా సీఏ ప్యారి బ్యాంక్ నుండి నలుగురికి రుణం ఇప్పించి లక్షకు రూ.5000 కమీషన్ తీసుకుందన్నారు. ఇంతటి అవినీతికి పాల్పడినటువంటి సీఏను వెంటనే విధుల నుండి తొలగించాలని అధికారులను డిమాండ్ చేశారు. అంతేకాకుండా పూర్తి స్థాయి సభ్యుల సంతకాలు లేకుండా బ్యాంకు నుండి డబ్బులను ఎలా డ్రా చేశారు అని అడగటానికి పోయినటువంటి రెండవ లీడర్ పరుపాటి మంజుల భర్త అయినా కుమారస్వామిపై సీఏ ప్యారీ భర్త కొడుకు ఆమోద్, ఈసుబ్ కలిసి భౌతికి దాడికి పాల్పడ్డారు. కావున ఈ చర్యలను వారు ఖండించారు. వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని పూర్తిగా డబ్బులను వసూలు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, జూన్ 12, (ప్రభాతవార్త)



విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో బుధవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, యూనిఫామ్స్ బుధవారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య, మధ్యాహ్న భోజనం, ఉపకార వేతనం, రవాణా సౌకర్యం, పాఠ్యపుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు పదో తరగతి వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించి పాఠశాలకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు వచ్చే విధంగా నిరంతరం కష్టపడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, ఎంపిడిఓ డాక్టర్ అరుంధతి, మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, పిఆర్ఎఇ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి మోర్తాల రాజు, వీవో అధ్యక్షురాలు బైగాని శ్రావణి, ఉపాధ్యాయులు వీర భద్రయ్య, సుశీల, జనార్ధన్, సంధ్యారాణి, మహేష్, అహ్మద్, అజీజ్, రజిని, జుమ్మిలాల్, కరుణ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్

నర్సంపేట, జూన్ 12, (ప్రభాతవార్త)



నర్సంపేట పట్టణంలోని జడ్పీఎస్ఎస్ మోడల్ యుపిఎస్ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాలను బుధవారం నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, జడ్పీఎస్ఎస్ ప్రధానోపాధ్యాయులు శాంతి కుమారి, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు ఎన్ సదాశివ పంపిణీ చేశారు.అనంతరం కౌన్సిలర్ వేముల సాంబయ్యగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేసిందని పాఠశాల అభివృద్ధికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో 2500 కోట్ల రూపాయలతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారని పాఠశాల ప్రారంభోత్సవం రోజునే పాఠ్యపుస్తకాలు దుస్తులు పంపిణీ చేయడం జరుగుతుందని విద్యార్థులు శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వెంగళ సంధ్య, దొమ్మటి రమాదేవి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాత శ్యాంప్రసాద్, మామిళ్ల మురళి, ఎన్ నందగోపాల్, కమారస్వామి, జెట్టి రవి, సురేందర్, శ్రీలత, సుజాత, వజ్రం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## మాజీ ఎంపిపి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మరిపెడ,జూన్12,(ప్రభాతవార్త)



మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన మరిపెడ మాజీ ఎంపిపి గండి బాబు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా బుధవారం ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, నాయకులు ఐలమల్లు, దశరథం, బట్టునాయక్, సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

కేసముద్రం రూరల్,జూన్12,(ప్రభాతవార్త)



మండల లోని కాట్రపల్లి గ్రామంలో విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్‌పై డిఈ పి.విజయ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాలపై అవగాహన కల్పించారు. గృహ వినియోగదారులు నాణ్యమైన విద్యుత్ వైర్లు వాడాలన్నారు. ఎవరు కూడా కొక్కెలకు తగిలించవద్దని, ఇంటి వద్ద ఎర్తింగ్ చేయించుకోవాలని సూచించారు. బావుల వద్ద మోటారు స్టార్టర్ బాక్సులకు ఎర్తింగ్ చేయాలన్నారు. రైతులు తమ యొక్క మోటార్లకు తప్పనిసరిగా కెపాసిటర్లు బిగించాలన్నారు. సర్వీస్ వైర్లను ఇనుప రేకులపై, ఇనుప పైపులపై వేయవద్దని వాటికి పివిసి పైపులు వేసుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న 200యూనిట్ల గృహజ్యోతి పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బావులకు డిడిలు లేనివారు కొత్తగా డిడిలు కట్టి వ్యవసాయ కనెక్షన్ తీసుకోవాలన్నారు. వోల్టేజ్ సమస్య ఉన్నచోట కొత్త ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దస్రునాయక్, ఎంపిటిసి సునిత, సూరయ్య, రవీందర్, యాకాంభ్రం, ఏఈ రాజు, లైన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, లైన్‌మెన్ ఐలేశ్వర్ పాల్గొన్నారు.

## ప్రముఖులంతా ప్రైవేట్ పాఠశాలలో చదివినవారే

**-పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్12,(ప్రభాతవార్త)

దేశంలోని ప్రముఖులంతా ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివారని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రినారాయణ అన్నారు. బుధవారం పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫార్మ్స్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, భోజనం అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ వీరలక్ష్మి, ఎవో కామాక్షి, శైలజ, లక్ష్మి, ఉపాధ్యాయ బృందం స్నేహలత, సుజాత, సౌభాగ్య, దుర్గయ్య, నాగరాణి పాల్గొన్నారు.



# బాలుర వసతి గృహం కాదది, జంతువుల నిలయం



ఇనుగుర్తి, జూన్ 12, ప్రభాతవార్త

మూడు దశాబ్దాలుగా ఎందరికో నీడనిచ్చి, ఉన్నత విద్యావంతులను తీర్చిదిద్దగా ఎందరో ఎందరెందరో ప్రభుత్వ, ప్రవేట్ రంగాల్లో స్థిరపడేలా చేసిన నాటి ఈ బాలుర వసతి గృహం నేడు పట్టించుకునే వారులేక వెలవెల పోతుంది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని బాలుర సాంఘిక సంక్షేమ వసతి గృహం 1981లో నాటి గ్రామసర్పంచ్ గండుఐలయ్య పట్టుదలతో అప్పటి ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అప్పటి నుండి ఎంతోమంది మేదావుల తయారుచేసి ఓ వెలుగు వెలిగిన ఈ వసతి గృహం నేడు కోతులకు, పందులకు వసతిగృహంగా మారడం బాదాకరం. ఈ పరిస్థితిలో ఉన్న ఈ వసతిగృహాన్ని పాలకులు గాని అధికారులుగానీ పట్టించుకోకపోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే స్పందించి హాస్టల్ మరమత్తులతోపాటు పూర్తిస్థాయిలో వార్డెన్‌ను నియమించి బలోపేతానికి కృషి చేయాలని కోరుతున్నారు.

# తొర్రూరు వార్త

# పొదుపు సంఘాల బలోపేతానికి కృషిచేయాలి

నెల్లికుదురు, జూన్ 12, ప్రభాతవార్త

మహిళా సంఘాలు ఆర్దికంగా పరిపుష్టి పొందటానికి బ్యాంక్ ద్వార రుణాల తీసుకుంటూ,తిరిగి రుణాలను చెల్లింపులు చేస్తున్న మండలంలోని మహిళా పొదుపు సంఘాల బలోపేతానికి బ్యాంక్ పరంగా కృషిచేయాలని వెలుగు ఏపిఎం వరదయ్య స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్‌ను కోరారు.కాగ మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ విదుల నిర్వహించిన రాజేష్ ఇటీవల బదిలిపై వెళ్ళిన క్రమంలో ఆయన స్దానంలో బుధవారం నూతన మేనేజర్‌గా బాద్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ను వెలుగు కార్యాలయ బృదం ఏపిఎంతోపాటు పలువురు సిసిలు, విఓఏలు మర్యాధ పూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్చాన్ని అందచేసి, శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిసి పద్మ, మహేందర్, వెంకటేశ్వర్లు, విఓఏ అధ్యక్షులు గుగులోతు హనుమంతు నాయక్, గడ్డల అశోక్, జెల్ల కవిత, నసియత్‌బేగం, రాము, ఇంద్ర, ఉష, విజయలక్ష్మి, స్వప్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.



# గర్భిణీలను 12వారాల్లోపు నమోదు చేయాలి



చిన్నగూడూరు, జూన్12, ప్రభాతవార్త

గర్భిణి స్త్రీలను 12వారాల్లోపు నమోదు చేయాలని జిల్లా డిప్యూటి డియంహెచ్‌వో డాక్టర్ అంబరీష అన్నారు. బుధవారం మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దాని పరిధిలోని జయ్యారం, మన్నెగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల్లోపు వారందరికి టీకాలు ఇప్పించాలన్నారు. వ్యాది నిరోదక టీకాలు 100శాతం అయెటట్టు చూడాలని, సాధారణ ప్రసవాలు ప్రొత్సహించాలన్నారు. గర్భిణీ స్త్రీలకు రక్తహీనత ఉందో లేదో ప్రతిసారి చెకప్‌కు వచ్చినప్పుడల్లా పరీక్షించి రక్తహీనత ఉన్నట్లైతే ఐరన్ ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ఇవ్వాలన్నారు. మొదటి, రెండు చెకప్‌లు వైద్యాధికారిచే మూడు, నాలుగు చెకప్‌లు జిల్లాలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో స్త్రీ వైద్యనిపుణులచే పరీక్షలు చేయించుకోవాలని, ఆశాలందరూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో కీటక జనిత వ్యాదులైన మలేరియా, డెంగూ, ఫైలేరియా, చికెన్ గునియా, వ్యాదులను అరికట్టేందుకు ఫ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనటి హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావ్, సబ్‌యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, డిపిహెచ్ఎన్‌వో కావేటి మంగమ్మ, ఎంఎల్‌హెచ్‌పి తార, హెల్త్ సూపర్‌వైజర్ రాధకుమారి, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు సంధ్య పాల్గొన్నారు.

# ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి



నెల్లికుదురు, జూన్ 12, ప్రభాతవార్త

ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌తో ఆవు మృతి చెందిన సంఘటన మండలంలోని మునిగలవీడు శివారు తండాలో చోటుచేసుకుంది. మునిగలవీడు శివారు జయరాం తండాకు చెందిన బాదితుడు జేత్య తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు మాదిరిగానే బుధవారం మేత కోసం వెళ్ళిన ఆవు ప్రమాధవశాత్తు బొజ్జన్నపేట దారి పక్కనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌కు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిందని,మృతి చెందిన ఆవు విలువ రూ.60వేలు ఉంటుందని, ప్రభుత్వం అదుకోవాలని భోరున విలపిస్తు తెలిపారు.

# పెండింగ్ పనులను తొందరగా పూర్తి చేయాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం కార్పొరేషన్ 33వ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న పనులను ప్రజల సౌకర్యార్థం తొందరగా పూర్తి చేయాలని కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ కోరారు. బుధవారం నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్‌ను ఆయన కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. 33వ డివిజన్‌లోని పలు కాలనీలకు చెందిన ఫైవ్ ఇంక్లయిన్ చౌరస్తాలో మదీనా మస్జిద్ వెనుకాల మూడు కల్వర్టు బ్రిడ్జీలు, అంబేద్కర్ నగర్‌లోని సంకల్పం యూత్ వద్ద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు, పరశురాం నగర్ గడ్డ మీద సిసి రోడ్డు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని ఈ సందర్భంగా ఆయన నగర కమిషనర్‌ను కోరారు.

# ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహణ

## పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బి.సుదర్శన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి ఆదేశాల మేరకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పెద్దపల్లి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ బొంకూరి సుదర్శన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ సిఎండి ఆదేశాల మేరకు డిప్యూటీ ఇంజనీర్స్, ఏఈడి, ఏఈ సెక్షన్ కార్యాలయాల నందు ప్రతి సోమవారం ఉదయం 9.30 ననుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, అదేవిధంగా ఎస్సీ కార్యాలయం నందు ప్రతి సోమవారం మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

నర్సింహులపేట, జూన్ 12, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వ సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇర్రి లింగారెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను తూచ తప్పక ఇప్పటికే అమలుచేస్తుందని, ఏక కాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, రేషన్ కార్డులు, సన్నబియ్యం, పంటల పెట్టుబడి వంటి మిగిలిన హామీలను అమలు చేసెందుకు ప్రభుత్వం సిద్దం అవుతుందన్నారు.

# ఈ నెల 14న సర్టిఫికేట్ల ప్రదానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 సేవా సమితి ఆధ్వర్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొంది పరీక్ష వ్రాసి ఉత్తీర్ణత సాధించిన వారికి ఈ నెల 14న శుక్రవారం స్థానిక మ్యూనిటీ హాల్‌లో ఉదయం 10గంటలకు సర్టిఫికేట్లు ప్రదానం చేయడం జరుగుతుందని జిఎం ఎల్‌వి.సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన టైలరింగ్, మగ్గం వర్క్స్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ పొందిన వారు సకాలంలో వచ్చి తమ సర్టిఫికేట్లను తీసుకోవాలని తెలిపారు.

# మైనింగ్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ సవరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థ ఫిబ్రవరి 23, 2024న విడుదల చేసిన ఎక్స్‌టర్నల్ ఎంప్లాయిమెంట్ నోటిఫికేషన్‌కు కొనసాగింపుగా బి టెక్ (మైనింగ్) ఫైనల్ ఇయర్ చదువుతున్న వారికి మెనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తూ కొరిజెండమ్ (సవరణ)ను విడుదల చేసినట్లు జిఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సి బిఆర్.దీక్షితులు ఒక ప్రకటనలో తెలిపారు. బిటెక్ (మైనింగ్) ఫైనల్ ఇయర్ చదువుతున్న వారు జూన్ 13, 2024 నుంచి జూన్ 19, 2024 వరకు సింగరేణి వెబ్‌సైట్ నందు మెనేజ్మెంట్ ట్రైనీ మైనింగ్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవచ్చని, పూర్తి వివరాలకు నోటిఫికేషన్‌ను చూడాలని ఆయన తెలిపారు.

# మున్నూరు కాపు సంఘ గ్రామ శాఖ అధ్యక్షునిగా తోట కాంతయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ మున్నూరు కాపు సంఘం అధ్యక్షునిగా తోట కాంతయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా కొట్టె నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల మురళీ, ప్రచార కార్యదర్శిగా గాండ్ల నర్సింగం, కోశాధికారిగా గాండ్ల రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని కాపు సంఘం నాయకులు, సభ్యులు సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని అధ్యక్షుడు కాంతయ్య అన్నారు.

# రొడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



నెల్లికుదురు, జూన్ 12, ప్రభాతవార్త

మండలంలోని కాచికల్ నుండి మేచరాజుపల్లి గ్రామం వరకు చేపడుతున్న రొడ్డు విస్తరణ పనులు నత్తనడుక నడుస్తుండటంతో వాహాన ఛోదకులు ఇబ్బందులకు గురౌతున్నారు.ప్రస్తుతం వర్షాకాలం ఐనందున రొడ్డు ఇరుపక్కల తోడిన రోడ్డులో వర్షంనీరు నిల్వ ఉండి వాహానాలు దిగబడుతున్నాయని,దీనికి తోడు రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఇండ్లలోకి వాహానాలు పోతున్నప్పుడు రోడ్డు నుండి వస్తున్న దుమ్మకు తట్టుకోలేక పోతున్నామని,కల్వర్టు వద్ద నీరు నిల్వ ఉండటంతో వాహాన ప్రమాదాలు జరిగే ప్రమాధం పొంచి ఉందని వాహానదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సత్వరమే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# స్పూర్తి అవార్డుకు డాక్టర్ దేవీ లక్ష్మినర్సయ్య ఎంపిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలోని యైటింక్లయిన్‌కాలనీ వసుంధర విజ్ఞాన వికాస మండలి స్పూర్తి అవార్డుకు మాజీ పోలీస్ డాక్టర్ దేవీ లక్ష్మినర్సయ్య ఎంపికయ్యారు. గత మూడు దశాబ్దాలుగా వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తిస్తూ ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు మండలి వారు పేర్కొన్నారు. వసుంధర విజ్ఞాన వికాస మండలి 31వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఈ అవార్డును అందజేయనున్నట్లు తెలిపారు. కాగా ఈ అవార్డుకు డాక్టర్ దేవీ లక్ష్మినర్సయ్య ఎంపిక కావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# భీమునిపాదం జలపాతం వద్ద రైతుల పూజలు

## సకాలంలో వర్షాలు కురియాలని వనభోజనాలు

**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త**

మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం వద్ద బుధవారం రైతులు సందడి చేసారు. ప్రతియేటా మృగశిర కార్తె ప్రారంభం తర్వాత వచ్చే మొదటి బుధవారం జలపాతం వద్ద ఉన్న దేవతల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. ఇందులో భాగంగా ఈ సంవత్సరం నాలుగు రోజుల క్రితం మృగశిర కార్తె ప్రవేశించగా ఆనవాయితీ ప్రకారం బుధవారం కొమ్ములవంచ గ్రామానికి చెందిన రైతు కుటుంబాలు భీమునిపాదం జలపాతం వద్దకు చేరుకొని జలపాతంలో స్నానాలు చేసారు. అనంతరం అక్కడున్న శివుడు, పాపమ్మ, నాగదేవత, వినాయకుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పొంగించి సంబురాలు జరుపుకున్నారు. అనంతరం అదే ప్రాంతంలో రైతు కుటుంబాలు వనభోజన కార్యక్రమం నిర్వహించాయి. ఈ సందర్భంగా కొమ్ములవంచ గ్రామ పెద్ద మైదం వెంకన్న మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తొలకరి సమయంలో వ్యవసాయ సాగుబాటు విజయవంతంగా కొనసాగాలని ఇక్కడి దేవతలకు మొక్కుకోవడం గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నదన్నారు. యేడాది కాలంలో మృగశిర కార్తె ప్రవేశించిన తర్వాత మొదటి బుధవారం, మహాశివరాత్రి, కార్తీక పౌర్ణమి పర్వదినాల రోజు జలపాతం వద్ద ఉన్న దేవతలకు తమ కుటుంబాల ఆధ్వర్యంలో తప్పనిసరిగా పూజలు నిర్వహిస్తామని తెలిపారు.





# అడవిలో నరికిన కలప స్వాధీనం

**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త**

గూడూరు సమీపంలోని గండిచెరువు ప్రాంత అడవుల్లో చెట్లను నరికి రవాణాకు సిద్ధం చేసిన కలపను అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మూడు రోజుల క్రితం నరికినట్లుగా చెప్పుకుంటున్న ఈ కలపను ఒకచోట కుప్పగా వేసి ఉంచిన సమాచారాన్ని అందుకున్న స్థానిక అటవీ అధికారులు మంగళవారం రాత్రి తమ సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్లి కలపను స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ల ద్వారా సదరు కలపను బుధవారం ఉదయం అటవీ కార్యాలయానికి తరలించారు. టేకుతో పాటు ఇతర జాతులకు చెందిన ఎదుగుతున్న చెట్లను నరికి బడితెలుగా మార్చారు. అటవీ పరిసర ప్రాంత గ్రామాలకు చెందిన వ్యక్తులే ఈ చర్యకు పాల్పడి ఉంటారని అటవీ అధికారులు భావిస్తున్నారు. వానాకాలం వ్యవసాయసాగు ప్రారంభిస్తున్న ప్రస్తుత తరుణంలో చెట్ల నరికివేత చర్చనియాంశంగా మారింది. అటవీశాఖ అధికారులు, సిబ్బంది అటవీ ప్రాంతాల్లో నిరంతర నిఘా కొనసాగిస్తున్నట్లు చెపుతున్నప్పటికీ చెట్ల నరికివేత మాత్రం ఆగడం లేదన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. కాగా గండిచెరువు ప్రాంతంలో అక్రమంగా చెట్లను నరికిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నట్లు తెలిసింది.





# 'మార్నేని'కి వెల్లువెత్తిన శుభాకాంక్షలు

## మల్లన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు

## కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీ



**ఐనవోలు,జూన్12,ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు చైర్మన్‌గా మార్నేని రవీందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఐనవోలు శ్రీమల్లికార్జునస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, పూజారులు ఆయనను సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నాక స్వామివారి శేషవస్త్రాలతో సత్కరించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. టెస్కాబ్ చైర్మన్‌గా ఎన్నికై ఐనవోలుకి చేరుకున్న మార్నేని రవీందర్‌రావుకు మండల వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు,సొసైటీ డైరెక్టర్లు,నాయకులు,కార్యకర్తలు,మాజీ సర్పంచ్‌లు,వివిధ గ్రామాల నుండి అభిమానులు ఆయనను మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆలయం నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో డీజే నడుమ డిసిసిబి బ్యాంకు వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించారు.డిసిసిబి బ్యాంకు సిబ్బంది,సొసైటీ డైరెక్టర్లతో కలిసి కేక్ కట్ చేశారు.దీంతో వివిధ గ్రామాల నుండి నాయకుల రాకతో ఐనవోలులో సందడిగా మారింది.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం



**రాయపర్తి ప్రభాతవార్త:**

రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో రాయపర్తి మండల ఎంపీపీ జినుగు అమిరెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీటీసీ ఐత రామ్ చందర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

# పూలు చల్లారు... స్వాగతించారు

## పాఠశాలల పునఃప్రారంభ సందడి



**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త**

వేసవి సెలవుల అనంతరం బుధవారం నుండి ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. నూతన విద్యా సంవత్సరంలోకి అడుగిడుతున్న విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య పాఠశాలలకు పరుగులు తీసారు. ఒకవైపు ఈనెల 6 నుండే బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్న క్రమంలో పాఠశాలల ప్రారంభ సందడి ప్రారంభవమైందనే చెప్పవచ్చు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి బుధవారం నుండి పాఠశాలలను తిరిగి తెరిచారు. గతంలో విద్యార్థులు లేరన్న కారణంతో కొన్ని సంవత్సరాల పాటు మూసి ఉంచిన పాఠశాలలు కూడా ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం తెరుచుకున్నాయి. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా మండలంలోని గాజులగట్టు శివారు పాటిమీదిగూడెం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కోలాహలానికి తెరలేపారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను వినూత్నరీతిలో పాఠశాలకు ఆహ్వానించిన తీరు ప్రత్యేకతను సంతరించుకుంది. విద్యార్థులను బ్యాండు మేళం మధ్య వారిపై పూలు చల్లుకుంటూ పాఠశాల వరకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అప్పటికే పాఠశాల ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించి ఉంచగా పాఠశాలకు చేరుకున్న విద్యార్థులకు నూతన పుస్తకాలు, పలకలు, ఏకరూప దుస్తులు అందజేసారు. పాఠశాల ఉపాధ్యాయుడు వాంకుడోతు గోపినాథ్ ఈ స్వాగత వేడుక నిర్వహించగా కార్యక్రమంలో గ్రామైక్యసంఘం అధ్యక్షురాలు భద్రమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పంచాయతి కార్మికుల వేతనాలు చెల్లించాలి



**గూడూరు, జూన్ 12, ప్రభాతవార్త**

నెలల తరబడిగా పెండింగ్‌లో ఉన్న పంచాయతి కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించే దిశగా చర్యలు చేపట్టాలని మండలంలోని గ్రామపంచాయతి కార్మికులు అధికారులకు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు గ్రామపంచాయతి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ అధికారి వీరస్వామికి వినతిపత్రం అందజేసారు. మండలంలోని గ్రామపంచాయతీల్లో పని చేస్తున్న సిబ్బందికి గత తొమ్మిది మాసాలుగా వేతనాలు లేవని, దీంతో కుటుంబ పోషణ భారంగా మారి కార్మికులు నానా ఇబ్బందులు పడుతున్నారని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సకాలంలో వేతనాలు అందకున్నా పారిశుద్య నిర్వహణ, మంచినీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణ పనులు నిరంతరం చేయడం జరుగుతున్నదన్నారు. పంచాయతి కార్మికుల ఇబ్బందులను ధృష్టిలో ఉంచుకొని పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, లేని తీరుకు విధులను బహిష్కరించడానికి కూడా వెనుకాడబోమని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ ప్రతినిధులు మొయినొద్దీన్, గోపాల్, కుమారస్వామి, సత్యనారాయణ, ముత్తయ్య, లక్ష్మయ్య, వెంకటయ్య, రాజు తదితరులు ఉన్నారు.